# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 215 | సోమవారం 12 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




## కేసీఆర్ ముక్కు నేలకు రాసి
# నల్గొండ రావాలి

- కేసీఆర్‌పై కోమటిరెడ్డి ఫైర్..
- క్షమాపణలు చెప్పాల్సిందే..
- ఎస్ఎల్‌బీసీని కుర్చీ వేసుకొని పూర్తి చేస్తానన్న కేసీఆర్ మాట తప్పాడు
- సభ రోజు నల్గొండలో ప్రజలకు క్షమాపణ చెప్పాకే కేసీఆర్ ప్రసంగించాలి
- కేసీఆర్ మాట తప్పడంపై నల్గొండ టౌన్‌లో సభ రోజు వినూత్న నిరసన చేస్తాం

నల్లగొండ

తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేతపై మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి సీరియస్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ నల్లగొండ జిల్లాలోకి రావాలంటే ముందుగా ముక్కు నేలకు రాసి రావాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాను బీఆర్ఎస్ నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాకు మాజీ సీఎం కేసీఆర్ చేసిందేమి లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నేడు నల్గొండలో కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... నల్లగొండ జిల్లాకు కేసీఆర్ చేసిందేమీ లేదు. ఇక్కడ కుర్చీ వేసుకుని ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తానన్న కేసీఆర్ మాట తప్పాడు. బీఆర్ఎస్ నల్లగొండను నాశనం చేసింది. త్వరలో ఇక్కడికి కేసీఆర్ వస్తున్నారు. -మిగతా3లో

# అవినీతిపై విచారణకు సై!



- బీఆర్ఎస్ పాలనపై మండిపడ్డ సీఎం రేవంత్..
- వరుస విచారణలతో ఉచ్చు బిగించే యత్నం
- కేసీఆర్‌ను టార్గెట్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి
- ఇప్పటికే ప్రాజెక్టులు, ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌పై ఇప్పటికే కూపీ లాగుతున్న రేవంత్ గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, తప్పిదాలను ఎత్తి చూపుతూ విచారణలకుసై అంటున్న రేవంత్
- వ్యవసాయంపై శ్వేత పత్రం పెట్టి కేసీఆర్ పాలనలోని వైఫల్యాలను ఎండగట్టాలని లక్ష్యంగా పెట్టుకున్న రేవంత్

## ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ కీలక సూచనలు

- ఈనెల13వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ బ్యారేజ్‌ను సందర్శించనున్నా రేవంత్, ఎమ్మెల్యేలు
- అసెంబ్లీలో ఇరిగేషన్‌పై శ్వేతపత్రం విడుదల
- ఇరిగేషన్ చర్చలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

## బీజేపీకి 370 సీట్లు ఖాయం



- ఎన్నికల తర్వాత కాంగ్రెస్ కూటమి కనుమరుగు
- గిరిజనులంటే కాంగ్రెస్‌కు చిన్నచూపు
- వచ్చే ఎన్నికల్లో బీజేపీకి 370 స్థానాలు వస్తాయి
- ఎన్డీప కూటమికి 400 సీట్లు ఖాయం
- డబుల్ ఇంజన్ ప్రభుత్వంతో అభివృద్ధి పనులు డబుల్ స్పీడ్‌తో ముందుకు దూసుకుపోతున్నాయి
- రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ హవా కొనసాగుతుంది

2

# కాంగ్రెస్ ఏ హామీను నెరవేర్చడం లేదు

- ఎన్నో హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీలను అమలు చేయకుండా మరిచారు
- మన కేసీఆర్ పేదింటి ఆడపచుల పెళ్లిలకు ఆదుకోవాలని కల్యాణ లక్ష్మీ పథకం తెచ్చారు
- నాలుగు వేల పెన్షన్ ఇవ్వడం దేవుడెరుగు, ఇచ్చే రెండు వేల కూడా పెన్షన్ ఇవ్వడం లేదు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు




సిద్దిపేట

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఎన్నో హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీలను అమలు చేయకుండా మరిచారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆదివారం నాడు సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాదీము బారక్, కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రూ. నాలుగు వేల పెన్షన్ ఇస్తామని ఇవ్వడం -మిగతా3లో

# రాష్ట్రంలో భారీగా ఎంపీడీవోల బదిలీ

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం..
- నిన్న డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్ల బదిలీ
- రాష్ట్వవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో సేవలందిస్తున్న 395 మంది ఎంపీడీవోలను ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు
- రాబోయే రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారుల బదిలీలు




హైదరాబాద్

తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతున్నది. నిన్న డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లను బదిలీ చేసిన ప్రభుత్వం తాజాగా ఎంపీడీవోలను బదిలీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో సేవలందిస్తున్న 395 మంది ఎంపీడీవోలను ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సొంత జిల్లాల్లో పని చేస్తున్న వారితో పాటు మూడేళ్లకుపైగా ఒకేచోట పని చేస్తున్న ఉద్యోగులను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలని గతేడాది డిసెంబర్‌లో ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈసీ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వం 395 మంది మండల పరిషత్ డెవలప్‌మెంట్ అధికారులను బదిలీ చేసింది. ఇదిలా ఉండగా.. శనివారం ప్రభుత్వం 32 మంది డిప్యూటీ కలెక్టర్లతో -మిగతా3లో

# 16 లోపు బీజేపీ జాబితా?

- అసెంబ్లీ ఎన్నికల్లో మెరుగైన స్థానాలు సాధించిన బీజేపీ
- లోక్‌సభ ఎన్నికల్లోనూ అదే జోష్ కొనసాగించాలని భావన
- లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై బీజేపీ కసరత్తు
- ఫిబ్రవరి 16లోపే అభ్యర్థులను ప్రకటించనున్నట్లు కేంద్ర ఎన్నికల కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం




హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మెరుగైన స్థానాలు సాధించింది బీజేపీ. అదే జోష్‌ను లోక్ సభ ఎన్నికల్లో కూడా కొనసాగించాలని భావిస్తోంది. ఇందుకోసం లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై బీజేపీ కసరత్తు చేస్తోంది. అభ్యర్థుల ఎంపికపై హైకమాండ్‌తో బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి చర్చలు జరిపారు. -మిగతా3లో



## చట్టాల నిలిపివేత మోదీ ఎత్తుగడ

- వివాదాస్పద సాగు చట్టాల రద్దుపై ఇప్పటికీ వెలువడని నోటిఫికేషన్ : ఖర్గే
- గత పదేండ్లుగా మోదీ సర్కార్ రైతులు, కార్మికులను దగా చేసింది
- 2024లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఈ చట్టాలను రద్దు చేస్తుంది
- అన్నదాతలు ఢిల్లీ సరిహద్దుల్లో రోడ్లపై కూర్చుంటే ఏ ఒక్కరూ వారితో మాట్లాడలేదు

2

## శివబాలకృష్ణ కేసులో
# మరో ట్విస్ట్

- ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ అంశాన్ని బయటకు తీసిన ఏసీబీ
- శివ బాలకృష్ణ కేసులో తాజాగా ఏసీబీ నివేదిక రెడీ
- ఏసీబీ నివేదికలో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ వ్యవహారాన్ని ప్రస్తావన
- బాలకృష్ణ దగ్గర నుంచి అరవింద్ కుమార్ పెద్ద మొత్తంలో డబ్బు తీసుకున్నట్టు నివేదిక




హైదరాబాద్:

హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అవినీతి కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఈకేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసుకు సంబంధించి ఏసీబీ.. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ అంశాన్ని బయటకు తీసింది. దీంతో, విచారణ చేపట్టేందుకు సిద్ధమైంది. వివరాల ప్రకారం.. హెచ్ఎండీఏ అధికారి శివబాలకృష్ణ అవినీతి కేసులో మరో కీలక -మిగతా3లో

# చట్టాల నిలిపివేత మోదీ ఎత్తుగడ

మూడు వ్యవసాయ చట్టాల నిలిపివేత మోదీ ఎత్తుగడని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఈ మూడు నల్ల చట్టాల రద్దుకు సంబంధించి నోటిఫికేషన్ ఇంకా వెలువడలేదని, 2024లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఈ చట్టాలను రద్దు చేస్తుందని హామీ ఇచ్చారు. కనీస మద్దతు ధరపై చట్టం సహా పలు డిమాండ్ల సాధన కోసం కొన్ని రైతు సంఘాలు ఫిబ్రవరి 13న ఛలో ఢిల్లీకి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ఖర్గే ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. గత పదేండ్లుగా మోదీ సర్కార్ రైతులు, కార్మికులను దగా చేసిందని పంజాబ్‌లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సదస్సులో ఖర్గే ఆరోపించారు. అన్నదాతలు ఢిల్లీ సరిహద్దుల్లో రోడ్లపై కూర్చుంటే ఏ ఒక్కరూ వారితో మాట్లాడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు వివాదాస్పద సాగు చట్టాలను నిలిపివేసినా వాటి రద్దుకు సంబంధించిన నోటిఫికేషన్ ఇప్పటివరకూ విడుదల కాలేదని ఖర్గే అన్నారు.

ఇది మోదీ ఎత్తుగడని, కేంద్ర ప్రభుత్వం దేశానికి వెన్నెముక వంటి రైతాంగం, యువత వెన్నువిరిచిందని కాషాయ పాలకులపై విరుచుకుపడ్డారు. తమ హక్కుల సాధన కోసం మళ్లీ దేశ రాజధాని బాటపట్టిన పంజాబ్ రైతాంగాన్ని తాను అభినందిస్తున్నానని ఖర్గే అన్నారు. రైతుల భూములను బడా కార్పొరేట్లకు దోచిపెట్టే చట్టాలను బీజేపీ తీసుకొచ్చిందని, ఈ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా తాము పోరాటం చేశామని,



భవిష్యత్‌లోనూ తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

**ఎవరూ కలిసిరాకపోయినా ఫర్వాలేదు.. ఆప్‌పై ప్రకటనపై మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యలు..!**

ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌కు వరుస షాక్‌లు ఇస్తున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని ప్రకటించాయి. పంజాబ్, ఛండీగఢ్ లోక్‌సభ స్థానాల్లో ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ శనివారం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, భగవంత్ మాన్ ప్రకటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు.

పంజాబ్‌లో ఒంటరిగా పోటీ చేయాలని కాంగ్రెస్ హైకమాండ్ మాట్లాడడం ఇదే తొలిసారి. లూథియానా జిల్లాలోని సమ్రాలాలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల్లో మాట్లాడుతూ పలువురు నేతలు ఆప్‌తో పొత్తు పెట్టుకోవద్దని పంజాబ్‌కు చెందిన పలువురు నేతలు హైకమాండ్‌కు తెలిపారు. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ మాత్రమే నష్టపోవాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు. మోదీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ఇండియా కూటమి సిద్ధమవుతోందని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఎక్కడా సమన్యాయం జరగడం లేదు.. పోరాడాల్సిందేనని కాంగ్రెస్ కార్యకర్తలు అర్థం చేసుకోవాలని సూచించారు. ఒంటరిగా పోరాడాలని.. చివరి వరకు పోరాడి విజయం సాధించాలన్నారు. ఎవరైనా వచ్చినా ఫర్వాలేదు.. రాకపోయినా ఫర్వాలేదన్నారు. దేశవ్యాప్తంగా ఈ నిర్ణయం తీసుకున్నామని.. ఇది కేవలం పంజాబ్‌కు సంబంధించినది కాదన్నారు. గట్టిగా పోరాడాలంటూ మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ కార్యకర్తలకు గెలుపు మంత్రోపదేశం చేశారు. కాంగ్రెస్ గెలవాలంటే కార్యకర్తలు రంగంలోకి దిగాలన్నారు. ప్రజలను కలవాలని.. వారి అపోహలు తొలగిపోవాలన్నారు. ముందుగా ప్రజలు మధ్యలోకి వెళ్లాలని.. వారితో మాట్లాడాల్సి ఉంటుందని.. తాము ఏం చేశామో.. మోదీ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు చెప్పాలన్నారు.

# నాడు మిత్రులు.. నేడు శత్రువులు..!
# బీజేపీ-అన్నాడీఎంకే మధ్య వార్..!

తమిళనాడులో గతంలో మిత్రపక్షాలుగా కొనసాగిన బీజేపీ, ఏఐఏడీఎంకే పార్టీలు ప్రస్తుతం దుమ్మెత్తిపోసుకుంటున్నాయి. ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కే అన్నామలై రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టగా మద్దతు లభిస్తున్నది. ఇది అన్నాడీఎంకే పార్టీకి మింగుడుపడడం లేదు. అన్నామలైపై ఆ పార్టీ విమర్శలకు దిగుతున్నది. తమిళనాడు రాజకీయాల్లో బీజేపీ, ఏఐఏడీఎంకే పోరు కొనసాగుతున్నది. రెండు పార్టీల మధ్య పంచాయితీతో అధికార డీఎంకే కలిచివచ్చింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల కోసం డీఎంకే కూటమిలోని భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరుపుతున్నది. దాంతో పాటు ఎన్నికల కోసం మేనిఫెస్టోను సైతం సిద్ధం చేస్తున్నది. కాంగ్రెస్, విడుతలై చిరుతైగల్ కట్చి, వామపక్షాలతో పొత్తుకు డీఎంకే సిద్ధమైంది. దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం, పట్టాలి మక్కల్ కట్చి పార్టీలు పొత్తులపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. బీజేపీ, ఏఐఏడీఎంకే పార్టీలు సైతం కూటముల కోసం ప్రయత్నాలు



జరుపుతున్నాయి. అన్నామలై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడయ్యాక అన్నాడీఎంకే నాయకత్వం ఈ పళనిస్వామి చేతుల్లోకి వెళ్లిన తర్వాత రెండు పార్టీల మధ్య సంబంధాలు దెబ్బతింటూ వస్తున్నాయి. రాష్ట్రంలోని మైనారిటీల ఓట్లను పొందేందుకు యూనిఫాం సివిల్ కోడ్ సహా కేంద్రం తీసుకున్న పలు నిర్ణయాలను పళనిస్వామి వ్యతిరేకిస్తూ వస్తున్నారు. దీంతో బీజేపీకి పళనస్వామి అంటే ఇష్టపడడం లేదు. అన్నాడీఎంకేలో మాజీ సీఎం ఓ పన్నీర్ సెల్వంకే బీజేపీ ప్రాధాన్యం ఇస్తున్నది. మరో వైపు బీజేపీ అంటేనే అన్నాడీఎంకే మండిపడుతున్నది. ఇందు కారణాలు సైతం లేకపోలేదు. ఇటీవల కాలంలో దాదాపు 12 మంది కీలక నేతలు బీజేపీలో చేరారు. ఇందులో పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉన్నారు. వీరితో పాటు డీఎంకే, కాంగ్రెస్, డీఎండీకేలకు చెందిన ఒక్కో మాజీ ఎమ్మెల్యే కూడా బీజేపీలో చేరారు. అయితే, అన్నామలై, బీజేపీలపై అన్నాడీఎంకే మాజీ మంత్రి డీ జయకుమార్ విమర్శలు గుప్పించారు. బురదలో కప్పబడిన గుర్రం లాంటివాడని, దానిపై నీరు పడగానే.. అతని నిజ స్వరూపం బయటకు వస్తుందంటూ విమర్శించారు. అన్నామలై రాజకీయ అనుభవం లేని వ్యక్తి అన్నారు. అయితే, డీఎంకే, ఏఐఏడీఎంకే అవినీతి, అరాచకాలను ప్రోత్సహిస్తున్నాయని అన్నామలై ఆరోపిస్తున్నారు.

# ఒకేసారి ఐదుగురికి భారతరత్న..
# మోదీ వ్యూహం అదేనా?

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న బిరుదు ఇవ్వడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అయింది. అదే సమయంలో నరేంద్ర మోదీ వ్యూహాత్మకంగా ఈ అవార్డులను ప్రకటిస్తున్నారన్న అభిప్రాయం కూడా ఏర్పడుతోంది. యూపీలో మరో మాజీ ప్రధాని చరణ్ సింగ్, బీహారులో మాజీ సీఎం కర్పూరి ఠాకూర్ కు, మాజీ ఉప ప్రధాని ఎల్.కె. అద్వానికి, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్.ఎస్.స్వామినాదన్‌కు ఈ అవార్డులు ఇచ్చారు. వీరిలో ఎవరిపైన అభ్యంతరాలు లేవు. కాకపోతే ఎన్నికలు మరో రెండు నెలల్లో జరగనున్న తరుణంలో ఈ ప్రముఖులను ఎంపిక చేసుకున్న తీరు మాత్రం చర్చనీయాంశమే. బీహారులో జేడీయూ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఎన్డీఏ కూటమిలోకి మారిన నేపథ్యంలో అక్కడ ఉన్న బీసీ వర్గాలను ఆకట్టుకోవడానికి దివంగత నేత కర్పూరికి భారత రత్న ఇచ్చారు. మాజీ ఉప ప్రధాని అద్వానికి ఇవ్వడంలో బీజేపీ ఇంటరెస్టు ఉంటుంది. అద్వానికి సరైన ప్రాధాన్యత లభించడం లేదన్న భావన ప్రబలిన తరుణంలో ఆ వాదనను పూర్వపక్షం చేయడానికి ఇచ్చి ఉండవచ్చు. దివంగత నేత చరణ్ సింగ్‌కు భారతరత్న ఇవ్వడం ద్వారా యూపీలో జాట్ వర్గాన్ని ఆకట్టుకునే ప్లాన్ ఉండవచ్చు. దానికి తగినట్లే చరణ్ సింగ్ మనుమడు జయంత్ సమాజవాది పార్టీ కూటమి నుంచి ఎన్డీఏ.లోకి వచ్చేస్తున్నట్లు ప్రకటించారు. స్వామినాధన్ తమిళనాడుకు చెందినవారు. ఇటీవలికాలంలో ఆ రాష్ట్రంపై మోదీ ఫోకస్ పెట్టారు. ఇది కూడా ఒక కారణం కావచ్చు. ఇక ఇంకో దివంగత నేత పీవీ నరసింహారావు కాంగ్రెస్ ప్రధాన మంత్రిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ప్రగతికి బాటలు వేశాయి. బహుభాషా కోవిదుడు అయిన పీవీ నరసింహారావు పట్ల అందరిలోను గౌరవ భావం ఉన్నప్పటికి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని యూపీఏ ఇవ్వని భారత రత్న అవార్డును బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ. ఇవ్వడం కూడా ఆసక్తికర అంశమే. తెలంగాణలో పీవీ పట్ల ఉన్న అభిమానాన్ని దృష్టిలో ఉంచుకుని కూడా ఈ నిర్ణయం చేసి ఉండవచ్చు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో తెలంగాణ లో ఎక్కువ సీట్లు గెలవాలని ప్రయత్నిస్తున్న బీజేపీ దీనిని కూడా ఒక అస్త్రంగా వాడుకోవచ్చు. ఇక్కడ మరో కోణం ఏమిటంటే 1992లో బాబ్రిమసీదు కూల్చివేత ఘటనకు సంబంధించి అద్వానిపై అప్పట్లో కేసు నమోదు అయింది. ఆ మసీదు కూలుతున్నప్పుడు పీవీ నరసింహారావు గట్టి చర్య తీసుకోకుండా మౌనంగా ఉన్నారన్న విమర్శ ఉంది. వీరిద్దరికి ఒకేసారి భారతరత్న ఇవ్వడం గమనించదగ్గ అంశమే. పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంస్కరణలను ఆ రోజుల్లో బీజేపీ, వామపక్షాలు వ్యతిరేకించేవి. నిరసనలు చేపట్టేవి. ఆ తర్వాత కాలంలో బీజేపీ కూడా వాటినే అనుసరించింది. కాని చిత్రంగా కాంగ్రెస్ లో పవర్ ఫుల్ ఉమన్ గా ఉన్న సోనియాగాంధీతో పీవీకి అప్పట్లో



విబేధాలు వచ్చాయి. సోనియాగాంధీ చేసిన కొన్ని డిమాండ్లను పీవీ అంగీకరించలేదని,దాంతో ఆయనపై కోపం పెంచుకున్నారని అంటారు. అందువల్లే పీవీ ఢిల్లీలో మరణిస్తే, కుటుంబ సభ్యులు కోరినా, దేశ రాజధానిలో అంత్యక్రియలకు అవకాశం ఇవ్వలేదని అంటారు. ప్రత్యేక ఘాట్ను ఏర్పాటు చేయలేదన్న భావన ఉంది. అంతేకాక ఏఐసీసీ కార్యాలయానికి ఆయన భౌతిక కాయాన్ని తీసుకు వెళ్లినప్పుడు లోపలికి తీసుకురాకుండా, గేటు బయటే ఉంచడం కూడా వివాదాస్పదం అయింది. ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు అయిన పీవీ 1996లో కాంగ్రెస్‌ను తిరిగి అధికారంలోకి తెప్పించలేకపోయారు. తెలుగుదేశం, జెఎమ్ఎమ్ వంటి పార్టీలను చీల్చి అధికారంలో ఐదేళ్లపాటు కొనసాగినా, పార్టీ సాధారణ ఎన్నికలలో ఓటమి పాలైంది. జెఎమ్ఎమ్‌కు లంచాలు ఇచ్చారన్న అభియోగానికి గురయ్యారు. ఇన్ని ఉన్నప్పటికీ దేశ ప్రయోజనాల రీత్యా ఆయన చేపట్టిన కార్యక్రమాలు మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా పెద్దగా సక్సెస్ కాలేకపోయిన పీవీ దేశ ప్రదానిగా సఫలం అయ్యారని చెప్పాలి. తెలుగువారిలో భారతరత్న అవార్డు పొందిన తొలి వ్యక్తిగా పీవీ కీర్తిప్రతిష్టలు పొందారు. తెలుగువారందరికి ఇది గర్వకారణమే. ఒకప్పుడు ప్రధానిగా మాత్రమే కాకుండా , ఏఐసీసీ అధ్యక్షుడుగా అధికారం చెలాయించిన పీవీ ఆ తర్వాత కాలంలో కాంగ్రెస్ లో దాదాపు ఒంటరి అయ్యారు. 1991 లో రాజకీయాల నుంచి దాదాపు విరమించుకుని హైదరాబాద్ వచ్చేసిన ఆయన అనూహ్యంగా దేశ ప్రధాని అయ్యారు. ప్రధాని పదవి నుంచి దిగిపోయిన తర్వాత మళ్లీ అదే రకమైన పరిస్థితిని ఆయన ఎదుర్కొన్నారు. కాగా పీవీ మరణానంతరం ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మాత్రం హుస్సేన్ సాగర్ ఒడ్డున స్థలం కేటాయించి అంత్యక్రియలు జరిపించి ఆయన స్మృతివనంగా అభివృద్ది చేశారు. కాంగ్రెస్ అధిష్టానం అనుసరించిన వైఖరి నేపథ్యంలో పీవీ కుటుంబం కూడా కాంగ్రెస్ కు దూరం అయింది. 2014లో తెలంగాణ ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ ఆ పరిస్థితిని తనకు అనుకూలంగా మలచుకున్నారు. పీవీ బందువులకు ప్రాదాన్యం ఇవ్వడం, ఒకరికి మంత్రి పదవి ఇవ్వడం , పీవీ కుమార్తె అయిన వాణి కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం వంటివి చేశారు. పీవీ శత జయంతి ఉత్సవాలను కూడా నిర్వహించారు. ఇప్పుడు పీవీకి భారత రత్న ఇవ్వడం ద్వారా తెలంగాణలో బీజేపీకి ఎంత మేర రాజకీయ లబ్ది చేకూరుతుందన్నది చూడాలి. బీఆర్ఎస్ కూడా ఈ విషయంలో పోటీ పడుతుంది. కాంగ్రెస్‌కు మాత్రం ఇది కొంత ఇబ్బందికరమైనదే. పీవీకి భారత ఇవ్వలేకపోయారన్న విమర్శను ఎదుర్కుంటోంది. పార్లమెంటు ఎన్నికలలో ఈ అంశం ఎంత ప్రభావం చూపుతుందన్నది అప్పుడే చెప్పలేం. కాగా మరో నేత , తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుకు భారత రత్న ఇవ్వాలన్న డిమాండ్ రెండు దశాబ్దాలుగా ఉంది. వాజ్ పేయి ప్రధానిగా ఉన్నప్పుడు ఆయనకు భారత రత్న ఇవ్వడానికి దాదాపు నిర్ణయం అయిపోగా , అందుకు ఎన్టీఆర్ కుటుంబ సభ్యులే అడ్డుకున్నారన్న అభిప్రాయం ఉంది. ఎన్టీఆర్ రెండో భార్య లక్ష్మీపార్వతి ఆ అవార్డును స్వీకరించే అవకాశం ఉండడంతో ,అది ఇష్టలేని కుటుంబ సభ్యులు బిరుదును అప్పట్లు ఇవ్వవద్దన్నారని చెబుతారు. ఆ రోజుల్లో చంద్రబాబు నాయుడు ఏపీ ముఖ్యమంత్రిగా, ఎన్డీఏ కన్వీనర్‌గా కూడా ఉండేవారు. అయినా ఎన్టీఆర్‌కు భారత రత్న రాలేదు. కాని ప్రతి మహానాడులోను ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలని తీర్మానం చేస్తుంటారు. దాంతో ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల చిత్తశుద్దిపై సందేహాలు ఏర్పడ్డాయి. 2014-2019 టర్మ్‌లో కూడా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ.లో ఉన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వంలో ఇద్దరు టిడిపి మంత్రులు కూడా ఉన్నారు. అయినా ఎన్టీఆర్‌కు మాత్రం భారతరత్న రాలేదు. 2018లో మోదీతో తగదా పడి బయటకు వచ్చారు. దాంతో కాస్తో,కూస్తో ఉన్న అవకాశం కూడా పోయినట్లయింది. అదేకనుక ఎన్టీఆర్‌కు కూడా భారతరత్న వచ్చి ఉంటే ఇద్దరు తెలుగువారు ఈ ఘనత సాధించినట్లయ్యేది. ప్రధాని మోదీ వ్యూహాత్మకంగానే పద్మ అవార్డులు ప్రకటిస్తుంటారు. ఉదాహరణకు యూపీ మాజీ ముఖ్యమంత్రి మూలాయం సింగ్, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శరద్ పవార్ కు, కేంద్ర మాజీ మంత్రి గులాం నబీ అజాద్ వంటివారికి పద్మవిభూషణ్ అవార్డులు ఇచ్చారు. ఎన్నికల టైమ్‌లో ఐదుగురికి భారత రత్న అవార్డులు ఇవ్వడంతో రాజకీయంగా ప్రాముఖ్యత ఏర్పడింది.

## నిక్కీ హేలీ భర్తపై ట్రంప్ వ్యాఖ్యలు.. త్యాగం తెలియదంటూ ఫైర్



అమెరికా అధ్యక్ష అభ్యర్థి రేసులో పోటీపడుతున్న మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ ప్రైమరీ ఎన్నికల్లో దూసుకుపోతున్నారు. అయితే నెవడా రాష్ట్రంలో ట్రంప్‌కు గట్టిపోటి ఇస్తున్న మరో నేత నిక్కీ హేలీ పోటీకి దూరంగా ఉండటంతో ట్రంప్ గెలుపొందారు. తాజాగా ట్రంప్ చేసిన ఆరోపణలపై నిక్కీ హేలీ కౌంటర్ ఇచ్చారు. ఆదివారం ప్రచారంలో పాల్గొన్న డొనాల్డ్ ట్రంప్.. ప్రచారంలో నిక్కీ హేలీ భర్త కనించడం లేదు? ఆయన ఎక్కడ? ఆయనకు ఏమైంది? అని విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలపై నిక్కీ హేలీ స్పందించారు. ఇలాంటి ప్రశ్నలు ప్రత్యక్షంగా డిబేట్‌లో పాల్గొన్నప్పుడు అడగాలని.. కానీ ఇలా తన వెనకాల ప్రచారంలో విమర్శ ఏంటని ట్రంప్‌పై మండిపడ్డారు. మీకు ఏదైనా చెప్పాలనిపిస్తే.. సూటిగా చెప్పాలి. కానీ.. వెనకాల విమర్శలు చేయొద్దు. స్టేజ్ మీదకు వచ్చి డిబేట్‌లో నా ముందు మాట్లాడాలి' నిక్కీ హేలీ దుయ్యబట్టారు. 'నా భర్త మైఖేల్ దేశానికి సేవలు అందించారు. దాని గురించి నీకు ఏం తెలియదు(డొనాల్డ్). మైకేల్ సేవలకు నేను గర్విస్తున్నా. ప్రతి మిలిటరీ కుటుంబానికి తెలుసు మిలిటరీలో పనిచేసినవారి త్యాగం గురించి. మిలిటరీ బలగాల త్యాగం తెలియని వాళ్లు అమెరికా కమాండర్-ఇన్-చీఫ్‌గా వ్యవహరించే అర్హత ట్రంప్‌కు లేదు. మిలిటరీ బలగాల త్యాగాలను కించపరిచే వ్యక్తి (డొనాల్డ్ ట్రంప్) మిలిటరీ డ్రైవర్ లైసెన్స్ పొందడానికి కూడా అర్హుడు కాదు' అని భారత సంతతి మహిళా నిక్కీ హేలీ కౌంటర్ ఇచ్చారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై నిక్కీహేలీ భర్త మైఖేల్ హేలీ'ఎక్స్' వేదికగా మండిపడ్డారు. 'ఇదే మనుషులు, జంతువుల మధ్య తేడా?జంతువులు ఎప్పుడూ మూగ జంతువుకు సారథ్యం వహించడానికి అనుమతి ఇవ్వవు' అని ఎద్దేవా చేశారు.


## బీజేపీకి 370 సీట్లు ఖాయం



**ఝుబువా(మధ్యప్రదేశ్):** గిరిజనులంటే కాంగ్రెస్‌కు చిన్నచూపు అని.. మధ్యప్రదేశ్ దుస్థితికి ఆ పార్టీయే కారణమని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. మధ్యప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఝుబువా జిల్లాలో బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, గిరిజనులను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేయడమే కాదు.. వారిని అవమానపరిచిందని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి 370 స్థానాలు వస్తాయని, ఎన్డీఏ కూటమికి 400 సీట్లు ఖాయమంటూ ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ కూటమి కనుమరుగవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ హవా కొనసాగుతుందని, బీజేపీ 370 సీట్లుకు పైగా గెలుచుకుంటుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఝుబువలో ఆదివారంనాడు రూ.7,550 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ఆదివారంనాడు శంకుస్థాన చేశారు. "ఆహార్ అనుదాన్ యోజన" కింద సుమారు రెండు లక్షల మంది మహిళా లబ్ధిదారులకు నెలవారీ ఇన్‌స్టాల్‌మెంట్లను అందజేశారు. ఈ పథకం కింద మహిళలకు, ముఖ్యంగా వెనుకబడిన తెగల మహిళలకు పౌష్టికాహారం కోసం నెలకు రూ.1,500 చొప్పున అందిస్తున్నారు. SVAMITVA పథకం కింద 1.75 లక్షల 'అధికార్ అభిలేఖ్' (భూమి హక్కుల రికార్డు)ని కూడా ప్రధాని పంపిణీ చేశారు. ఈ పథకం ప్రజలకు వారి భూమిపై అన్ని అధికారాలు కల్పించనుంది. గిరిజన యువకుల కోసం రూ.170 కోట్లతో ఏర్పాటు చేస్తున్న తాంత్యా మాలా భిల్ యూనివర్శిటికీ కూడా ప్రధాని శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసి జన్ జాతీయ మహాసభను ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ, ప్రజాసేవకు తాము కట్టుబడి ఉన్నామని, డబుల్ ఇంజన్ ప్రభుత్వంతో అభివృద్ధి పనులు డబుల్ స్పీడ్‌తో ముందుకు దూసుకుపోతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి ఇందుకు ఉదాహరణ అని అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాని వస్తుండటంపై చాలా చర్చ జరుగుతోందని, లోక్‌సభ ఎన్నికల పోరాటాన్ని ఝుబువా నుంచి ప్రధాని ప్రారంభించనున్నారని కొందరు చెబుతున్నారని, అయితే తాను ఎన్నికల ప్రచారం కోసం ఇక్కడకు రాలేదని, ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానని అన్నారు. గిరిజన కమ్యూనిటీ తమకు ఓటు బ్యాంకు కాదని, దేశానికి గర్వకారణమని ప్రశంసించారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని కూడా ఈ సందర్భంగా మోదీ వివరించారు. దీనికి ముందు, ఝుబువా ప్రధాని రోడ్‌షోలో పాల్గొన్నారు. రోడ్డుకి ఇరువైపులా ప్రజలు ప్రధానిపై పూలు జల్లుతా సాదరస్వాగతం పలికారు. ప్రధాని వెంట మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యూదవ్ కూడా రోడ్‌షోలో పాల్గొన్నారు.

## నితీష్‌కు వ్యతిరేకంగా తేజస్వి ఇంటిలో ఏం జరుగుతోంది?



బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు చెందిన రాష్ట్రీయ జనతాదళ్ ఎ?మ్మెల్యేలంతా ఆ పార్టీ నేత తేజస్వి నివాసంలో గృహనిర్బంధంలో ఉన్నారు. వారంతా తమకు కావాల్సిన దుప్పట్లు, మందులను శనివారం సాయంత్రమే తెప్పించుకున్నారు. ఈరోజు (ఆదివారం) ఉదయం తేజస్వి నివాసం బయట సందడి నెలకొంది. ఆర్జేడీ ఎమ్మెల్యేలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు తేజస్వీ యాదవ్ స్వయంగా సన్నాహాలు చేస్తున్నారు. ఆదివారం రాత్రి వరకు ఎమ్మెల్యేలంతా తేజస్వి నివాసంలోనే ఉండాలని పార్టీ ఆదేశించినట్లు ఆర్జేడీ వర్గాలు చెబుతున్నాయి. అంటే సోమవారం అసెంబ్లీలో జరిగే నితీష్ బలపరీక్షకు వీరంతా నేరుగా హాజరుకానున్నారు. తేజస్వి నివాసంతో 76 మంది ఎమ్మెల్యేలున్నారని, మరో ముగ్గురు ఎమ్మెల్యేలు రాలేదని సమాచారం.

# కేసీఆర్ ముక్కు నేలకు రాసి నల్గొండ రావాలి

-మొదటి పేజి తరువాయి

ఏ ముఖం పెట్టుకుని కేసీఆర్ మళ్లీ వస్తున్నారు. కేసీఆర్ ముక్కు నేలకు రాసి నల్లగొండకు రావాలి. బీఆర్ఎస్ సభ రోజున ఇక్కడి ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే కేసీఆర్ ప్రసంగించాలి. కేసీఆర్ మాట తప్పడంపై జిల్లా కేంద్రంలో వినూత్న నిరసన చేపడుతున్నాం. కేసీఆర్ కోసం కుర్చీ, పింక్ టవల్, ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నల్గొండ జిల్లాను బీఆర్ఎస్ ప్రభుత్వం సర్వ నాశనం చేసిందన్నారు. కేసీఆర్ ముక్కు నేలకు రాసి నల్గొండ రావాలన్నారు. ఎస్ఎల్బీసీని కుర్చీ వేసుకొని పూర్తి చేస్తానన్న కేసీఆర్ మాట తప్పాడన్నారు. సభ రోజు నల్గొండలో ప్రజలకు క్షమాపణ చెప్పాకే కేసీఆర్ ప్రసంగించాలని కోమటిరెడ్డి అన్నారు. కేసీఆర్ మాట తప్పడంపై నల్గొండ టౌన్‌లో సభ రోజు వినూత్న




నిరసన చేస్తామని తెలిపారు. కేసీఆర్ కోసం చైర్, పింక్ టవల్ ఎల్ఈడి స్క్రిన్ పోలీసు పర్మిషన్‌తో పెడతామని కోమటిరెడ్డి తెలిపారు.

అలాగే, రాష్ట్ర బడ్జెట్‌పై కూడా కోమటిరెడ్డి స్పందించారు. రాష్ట్ర బడ్జెట్ ప్రజా యోగ్యమైంది. బీఆర్ఎస్ చేసిన అప్పులకు కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించాం. కాళేశ్వరం మేడిగడ్డపై చర్చా వేదికలో అందరూ పాల్గొనాలి. కేఆర్ఎంబీ ఫైళ్లపై సంతకం పెట్టింది కేసీఆర్, హరీష్‌రావే అని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర బడ్జెట్ ప్రజాపయోగ్యమైందన్నారు. కేఆర్ఎంబీ ఫైళ్లపై సంతకం పెట్టిందే కేసీఆర్, హరీష్ రావు అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అప్పులకు కూడా బడ్జెట్ కేటాయించామన్నారు. కాళేశ్వరం మేడిగడ్డపై చర్చ వేదికలో అందరూ పాల్గొనాలని కోమటిరెడ్డి తెలిపారు.

# అవినీతిపై విచారణకు సై!

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌ను టార్గెట్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. వరుస విచారణలతో ఉచ్చు బిగించే యత్నం చేస్తున్నారు. ఇప్పటికే ప్రాజెక్టులు, ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌పై ఇప్పటికే కూపీ లాగుతున్న రేవంత్ అతి త్వరలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో 64 స్థానాల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులేస్తోంది. తమ కంటే ముందు పదేళ్లపాటు సాగిన బీఆర్ఎస్ పాలనలో జరిగిన లోపాలను ప్రజల ముందు ఉంచేందుకు సీఎం రేవంత్ రెడ్డి యత్నిస్తున్నారు. రాజకీయ విమర్శలు కాకుండా విచారణలకే ఆయన మొగ్గు చూపుతున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, తప్పిదాలను ఎత్తి చూపుతూ విచారణలకు సై అంటున్నారు రేవంత్. ఇందులో భాగంగానే మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక తెప్పించుకున్నారు. 13వ తేదీన అఖిలపక్షంతో మేడిగడ్డ సందర్శనకు వెళ్లాలని నిర్ణయించారు. దీనికి కేసీఆర్‌ను కూడా ఆహ్వానించాలని నిర్ణయించారు. మేడిగడ్డ సందర్శనకు ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరుకాకపోవచ్చని తెలుస్తోంది. కమిషన్ల కోసం కక్కుర్తి పడి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌పై



దుమ్మెత్తి పోస్తోంది. వ్యవసాయంపై శ్వేత పత్రం పెట్టి కేసీఆర్ పాలనలోని వైఫల్యాలను ఎండగట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు రేవంత్. పదేండ్ల వైఫల్యాలను లెక్కలతో సహా వివరించి ప్రజల్లో దోషిగా నిలబెట్టేందుకు యత్నిస్తున్నారాయన. కేసీఆర్ పాలనలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఘోరమైన అన్యాయం జరిగిందనేది రేవంత్ వాదన. కేసీఆర్ పాలనలోని నిర్ణయాలపై విచారణకు ఆదేశించే ముందు టెక్నికల్ ఆధారాలన్నీ సమకూర్చుకుంటున్నారు రేవంత్. రాష్ట్ర నీటిపారుదల శాఖలో ఇద్దరు ఇంజినీర్ ఇన్ చీఫ్‌లపై రేవంత్ ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుంది. రామగుండం ఈఎన్సీ ఎన్ వెంకటేశ్వర్లును సర్వీస్ నుంచి తొలగించింది. ఈఎన్సీ మురళీధర్‌ను రాజీనామా చేయాల్సిందిగా ఆదేశించడంతో ఆయన రాజీనామా చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కోసం అప్పటి మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ ప్రభుత్వ ఆదేశాలతోనే నిధులు విడుదల చేశానని ఇటీవలే చెప్పారు. మొత్తం వ్యవహారంపై రేవంత్ ప్రభుత్వం విచారణకు ఆదేశించే అవకాశాలున్నాయి. అతి త్వరలో సచివాలయం, అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహ నిర్మాణంపై విచారణ జరుపుతామని సీఎం రేవంత్ మీడియా ప్రతినిధులతో జరిపిన చిట్‌చాట్‌లో తెలిపారు. విచారణకు ఆదేశించే ముందే పూర్తి వివరాలను నివేదికల రూపంలో తెప్పించుకుంటున్నారాయన.

# 16 లోపు బీజేపీ జాబితా

-మొదటి పేజి తరువాయి

ఫిబ్రవరి 16లోపే అభ్యర్థులను ప్రకటించనున్నట్లు కేంద్ర ఎన్నికల కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే ఎవరికి ఏ స్థానాలు కేటాయిస్తారన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ స్థానాల నుంచి బరిలో దిగేందుకు ఈ అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారు.సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి, కరీంనగర్ నుంచి బండి సంజయ్ పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. అలాగే నిజామాబాద్ నుంచి ధర్మపురి అరవింద్, చేవెళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లోక్ సభ ఎన్నికల బరిలోకి దిగేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇక భువనగిరి నుంచి బూర నర్సయ్య గౌడ్, మహబూబ్‌నగర్ నుంచి డీకే అరుణ పోటీ చేయాలని భావిస్తున్నారు. మల్కాజిగిరి టికెట్ కోసం మురళీధర్ రావు, ఈటెల రాజేందర్



పేర్లు పరిశీలిస్తున్నారు. మల్కాజ్‌గిరి, మెదక్, హైదరాబాద్ అభ్యర్థులను ఫైనల్ చేయనుంది బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటి.మహబూబాబాద్ టికెట్ కోసం మాజీ ఎంపీ సీతారాం నాయక్ ప్రయత్నాలు చేస్తున్నారు. పెద్దపల్లి, మహబూబాబా ద్‌లలో కాంగ్రెస్ నేతలను చేర్చుకుని టికెట్ ఇచ్చే యోచనలో కమలం పార్టీ ఉంది. నాగర్ కర్నూలు, వరంగల్, జహీరాబాద్, అదిలాబాద్.. అభ్యర్థుల కోసం బీఆర్ఎస్ నేతలపై కాషాయ పార్టీ కన్నేసింది. ఖమ్మం, నల్గొండలలో బయటి నుంచి వచ్చిన వారికే అవకాశం ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఫిబ్రవరి 10 నుంచి 16లోపే అభ్యర్థుల తుది జాబితా విడుదల అయ్యే అవకాశం ఉంది

# ఏఐసీసీకి తెలంగాణ సేఫ్ జోన్‌గా మారిందా?

కాంగ్రెస్ కేంద్ర రాజకీయాలకు హైదరాబాద్ మహానగరం కేంద్ర బిందువుగా మారిందా? ఇతర రాష్ట్రాల్లో సంక్షోభాలను చక్కదిద్దడానికి తెలంగాణ రాష్ట్రాన్ని వాడుకుంటోందా? తెలంగాణలో అధికారం సాధించిన కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల్లోని తన పార్టీ, మిత్ర పక్షాల ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికి ఇక్కడ క్యాంప్‌లు నిర్వహిస్తోంది. ఇప్పటికే రెండు రాష్ట్రాల ఎమ్మెల్యేలకు హైదరాబాద్‌లో క్యాంప్‌లు నిర్వహించారు. తర్వాత ఏ రాష్ట్రం అంటూ సెటైర్లు వినిపిస్తున్నాయి. తెలంగాణకు ఏఐసీసీ ఎందుకింత ప్రాధాన్యం ఇస్తోంది? కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వానికి తెలంగాణ పార్టీ, తెలంగాణ రాష్ట్రం కీలకంగా మారాయి. తమ పార్టీ జాతీయ స్థాయిలో టీ.కాంగ్రెస్‌కు బాధ్యత పెరిగింది. ఇటీవల కాలంలో 5 రాష్ట్రాలలో ఎన్నికల్లో జరిగితే ఒక్క తెలంగాణలో మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అందుకే కీలక విషయాల్లో జాతీయ నాయకత్వం తెలంగాణ కాంగ్రెస్‌ను విశ్వాసంలోకి తీసుకుంటోందని పార్టీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ప్రస్తుతం పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో న్యాయ్ యాత్రలో కూడా టీపీసీసీ కీలకంగా వ్యవహరిస్తోంది. రాహుల్ గాంధీ వాడుతున్న అత్యాధునిక వోల్వో బస్సును కూడా తెలంగాణ కాంగ్రెస్ కు చెందిన నేతలు సమకూర్చారు. జాతీయ స్థాయిలో పార్టీ ప్రయోజనాలను కాపాడటంలో కూడా తెలంగాణ కాంగ్రెస్ ముందుంటోంది. ఇటీవల జార?ండ్‌లో ఇండియా కూటమి ప్రభుత్వానికి ఆపద వస్తే..అక్కడి ఎమ్మెల్యేలను కాపాడటంలో టీపీసీసీ అత్యంత చాకచక్యంగా వ్యహరించింది. జార?ండ్ నుంచి వచ్చిన 39 మంది ఎమ్మెల్యేలకు మూడు రోజుల పాటు శామీర్ పేటలోని



ఓ రిసార్ట్‌లో వసతి కల్పించింది. జార?ండ్ లో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం ఏర్పాటులో తోడ్పాటును అందించింది. ఇప్పుడు బీహార్ టాస్క్‌ను సైతం టీపీసీసీకే ఏఐసీసీ అప్పగించింది. బీహార్‌లో ఇండియా కూటమి నుంచి జేడీయూనేత నితీష్‌కుమార్ బయటకు వచ్చి.. ఎన్డీఏలో చేరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. బీహార్‌లో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఈనెల 12న అసెంబ్లీలో బలనిరూపణ చేసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు చేజారకుండా కాపాడుకోవాలని ఏఐసీసీ భావించింది. అందుకే వెంటనే వారిని కాపాడే టాస్క్‌ను టీపీసీసీకి అప్పగించింది. దీంతో బీహార్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలకు ఇబ్రహీంపట్నం లోని ఓ రిసార్ట్‌లో వసతి కల్పించారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ఎటువంటి పొత్తు లేకుండా అధికారంలో ఉన్న రాష్ట్రాలు కేవలం మూడు మాత్రమే. అందులో కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ఉన్నాయి. ఇందులో లో హిమాచల్ ప్రదేశ్ చాలా చిన్న రాష్ట్రం. అందువల్ల ఎదైనా సంక్షోభం వచ్చినప్పుడు ఎదుర్కొనే శక్తి ఈ రాష్ట్ర నాయకత్వానికి ఉండదు. ఇక మిగిలిన రెండు రాష్ట్రాలలో కర్ణాటకలో బీజేపీ చాలా బలమైన పార్టీ.. కాంగ్రెస్ కూటమి ఎమ్మెల్యేలను కాపాడుకోవాలంటే కర్ణాటక కంటే బీజేపీ బలం తక్కువగా ఉన్న తెలంగాణ బెటర్ అని ఏఐసీసీ భావిస్తోంది. అందుకే దేశంలో ఏ రాష్ట్రంలో పార్టీ క్రైసిస్ లో ఉన్నా దాన్ని తెలంగాణకు షిఫ్ట్ చేస్తుంది ఏఐసీసీ. దీనికి తోడు నార్త్ ఇండియా కంటే సౌత్ ఇండియాలో కాంగ్రెస్ కు బలమైన నాయకత్వం ఉండడంతో హైదరాబాద్ ను క్యాంపు కేంద్రంగా ఏఐసీసీ భావిస్తోందని పార్టీ నేతలు చెప్తున్నారు. మొత్తం మీద ఏఐసీసీకి తెలంగాణ సేఫ్ జోన్‌గా మారింది. అయితే ఇదే సమయంలో తెలంగాణ సొమ్మును ఏఐసీసీకి దోచి పెడుతున్నారనే విమర్శలు కూడా వినిస్తున్నాయి. ఏది ఏమైనా దేశ రాజకీయాల్లో టీ కాంగ్రెస్ ప్రాధాన్యత అయితే పెరిగిందనేది నిజం. ఇక్కడ పార్టీ అధికారంలోకి రావడమే అందుకు కారణమని వేరే చెప్పక్కర్లేదు.

## రాష్ట్రంలో భారీగా ఎంపీడీవోల బదిలీ..

-మొదటి పేజి తరువాయి

పాటు 132 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీజోన్-1లో 84 మంది తహసీల్దార్లు, మల్టీజోన్-2లో 48 మంది తహసీల్దార్లను బదిలీ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, రాబోయే రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారుల బదిలీలు చేపట్టనున్నట్లు తెలుస్తున్నది.

## ఉద్రిక్తత.. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌ను లాక్కెళ్లిన రైతులు



**నాగర్ కర్నూల్:** నాగర్ కర్నూల్ జిల్లాలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంపై వేరుశెనగ రైతులు దాడి చేశారు. దీంతో అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసమయ్యాయి. మార్కెట్ కమిటి ఛైర్మన్ ఛాంబర్‌లోకి దూసుకెళ్లిన రైతులు.. ఛైర్మన్‌ను కార్యాలయం నుంచి లాక్కెళ్లారు.

## శివబాలకృష్ణ కేసులో మరో ట్విస్ట్..

-మొదటి పేజి తరువాయి

మలుపు చోటుచేసుకుంది. శివ బాలకృష్ణ కేసులో తాజాగా ఏసీబీ నివేదిక రెడీ చేసింది. ఈ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఇక, ఈ కేసులో మరో కొత్త అంశాన్ని బయటకు తీసుకువచ్చింది. ఏసీబీ నివేదికలో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ వ్యవహారాన్ని ప్రస్తావించింది. బాలకృష్ణ దగ్గర నుంచి అరవింద్ కుమార్ పెద్ద




మొత్తంలో డబ్బు తీసుకున్నట్టు నివేదికలో పేర్కొంది. ఇక, ఈ వ్యవహారంలో ఐఏఎస్ అధికారి అయిన అరవింద్ కుమార్‌ను విచారించేందుకు ఏసీబీ.. ప్రభుత్వ అనుమతిని కోరింది. మరోవైపు.. బాలకృష్ణ నుంచి రికవరీ చేసిన ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. కాగా, గత పదేళ్ల కాలంలో దాదాపు 15 సెల్‌ఫోన్స్ మార్చినట్టు ఏసీబీ నివేదికలో వెల్లడించారు. ఈ ఫోన్లు, కాంటాక్ట్‌లకు సంబంధించి మరిన్ని కీలక విషయాలను ఏసీబీ వెల్లడించే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ ఏ హామీను నెరవేర్చడం లేదు

-మొదటి పేజి తరువాయి

లేదని మండిపడ్డారు. మన కేసీఆర్ పేదింటి ఆడపచుల పెళ్లిలకు ఆదుకోవాలని కల్యాణ లక్ష్మీ పథకం తెచ్చారని చెప్పారు. కల్యాణ లక్ష్మీ లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని ఇవ్వలేదన్నారు. నాలుగు వేల పెన్షన్ ఇవ్వడం దేవుడెరుగు, ఇచ్చే రెండు వేల కూడా పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. రెండు నెలల పెన్షన్ పెండింగ్‌లో ఉందన్నారు. 24గంటల కరెంట్ ఇస్తానని చెప్పి ఇవ్వడం లేదన్నారు. కరెంట్ రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని హరీశ్ రావు అన్నారు.

## ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ కీలక సూచనలు

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజాభవన్‌లో ఆదివారం ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రేపు(సోమవారం) అసెంబ్లీలో ఇరిగేషన్‌పై శ్వేతపత్రం విడుదల నేపథ్యంలో ప్రజా ప్రతినిధుల సమావేశం ప్రత్యేకత సంతరించుకుంది. ఇరిగేషన్ చర్చలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. కృష్ణా ప్రాజెక్టులు బోర్డుకు అప్పగించే విషయంలో నెలకొన్న వివాదంపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో జరిగిన అనేక అంశాలపై ఎమ్మెల్యేలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కొత్త ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఎమ్మెల్యేలకు మంత్రి ఉత్తమ్ వివరించనున్నారు. ఈనెల13వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ బ్యారేజ్‌ను రేవంత్, ఎమ్మెల్యేలు సందర్శించనున్నారు. ఎమ్మెల్యేలు మేడిగడ్డ సందర్శనపై సీఎల్పీ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్.. సీఎం రేవంత్‌తో బొంతు రామ్మోహన్ భేటీ



**హైదరాబాద్:** హైదరాబాద్‌పై కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. నగరంలో పట్టు పెంచుకోవడానికి ఆపరేషన్ ఆకర్ష్ వేగవంతం చేసింది. ఇప్పటికే మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియోద్దిన్ కాంగ్రెస్‌లో చేరగా, తాజాగా.. సీఎం రేవంత్‌రెడ్డితో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ భేటీ అయ్యారు. ఆయన పార్టీ మారతారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఉత్కంఠ నెలకొంది. కాగా, సీఎం రేవంత్‌ను కలుస్తున్న బీఆర్ఎస్ నేతల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. బీఆర్ఎస్‌పై బొంతు రామ్మోహన్ కొంతకాలంగా అసంతృప్తిగా ఉన్న సంగతి తెలిసిందే. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో బొంతు రామ్మోహన్ బీఆర్ఎస్ నుంచి ఉప్పల్ నియోజకవర్గ టికెట్ ఆశించి భంగపడ్డారు. అనూహ్యంగా ఆ నియోజకవర్గ టికెట్‌ను బండారు లక్ష్మారెడ్డికి కేటాయించడంతో బొంతు రామ్మోహన్‌లో అసంతృప్తి రగిలింది. ప్రస్తుతం మరోసారి బీఆర్ఎస్ నుంచి పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. లోక్‌సభ సీటు కూడా దక్కే అవకాశం లేకపోవడంతో పార్టీ మారాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయినట్లు సమాచారం.

# సంపాదకీయం

## పాకిస్థాన్‌లో ఎన్నికలా!?

మీరు, ఈ సంపాదకీయ పుటలోని - వ్యాసంపై దృష్టి పెట్టే ముందే, మొదటి పేజీలో పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికలపై వార్త చదివే వుంటారు. పాకిస్థాన్‌లో ఎన్నికలా!? రాజకీయ పరిశీలకులతో పాటు పాక్ ఓటర్లలో అత్యధికులు సైతం ఆ ప్రక్రియను ఒక 'ఎంపిక'గా మాత్రమేగానీ, ఒక 'ఎన్నిక'గా చూడడం లేదన్నది ఒక నిష్ఠుర సత్యం. పాకిస్థాన్‌లో ప్రజాస్వామిక మాంద్యానికి కారణమేమిటో మరి చెప్పనవసరం లేదు. ఆ దేశ సర్వం సర్వాధిపత్య సైన్యం ఒక పద్ధతి ప్రకారం తమ వ్యవస్థలోని సమస్త స్థాపరమైన నిరోధక సమతౌల్యాల (చెక్స్ అండ్ బ్యాలెన్సెస్)ను ఒక పద్ధతి ప్రకారం నిర్మూలించింది. పాకిస్థాన్‌కు భిన్నంగా భారతీయ ప్రజాస్వామ్యం ఇప్పటికీ సుదృఢంగా ఉన్నది. అయితే మన వ్యవస్థ అంతా సజావుగా, సక్రమంగా ఉందని భావించడం తొందరపాటే అవుతుంది. 'మ్యాచ్ ఫిక్సింగ్' (లాలూచీ క్రీడ) అనేది భారత ఉపఖండపు అంటువ్యాధి కాదూ? కనుక దేనినైనా వెన్వెంటనే విశ్వసించకుండా సంశయాత్మక వైఖరితో వివేచించడం ఆరోగ్యకరం. చండీగఢ్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక ఆ వాస్తవాన్ని మరోసారి నొక్కి చెప్పింది. ప్రపంచ అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక మేయర్ ఎన్నిక పెద్దగా ప్రాముఖ్యం లేని వ్యవహారమే. ఉపేక్షణీయమైనది. అయితే చండీగఢ్ మేయర్ పదవికి తాజాగా జరిగిన ఎన్నిక మరో విధంగా ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. అవును, ప్రస్తావిత మేయర్ ఎన్నిక భారత ప్రజాస్వామ్య దౌర్బల్యాలను బహిర్గతపరిచింది. ఎంతగా అంటే ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయక తప్పలేదు. పోలింగ్ ప్రక్రియను నిర్వహించిన రిటర్నింగ్ అధికారి అవకతవకలకు పాల్పడడం నియమ నిబంధనలను కెమెరా సాక్షిగా ఉల్లంఘించడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. అతడి చర్యలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమే కాదు, హత్య చేయడమేనని సుప్రీంకోర్టు ఆగ్రహించింది. సదరు రిటర్నింగ్ అధికారిని కఠినంగా శిక్షించాలని ఖండితంగా పేర్కొంది. ఇప్పటికివి న్యాయపరమైన వ్యాఖ్యలే కావచ్చుగానీ, అయితే చండీగఢ్‌లో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన వారిని ఎట్టి పరిస్థితులలోనూ శిక్షించి తీరాల్సిందేనన్న విషయమై సుప్రీంకోర్టు దృఢ సంకల్పంతో ఉన్నది. అత్యున్నత న్యాయవ్యవస్థ తీవ్ర ఆగ్రహం సమర్థనీయమైనదే, సందేహం లేదు. అయితే ఇబ్బంది కలిగించే ప్రశ్న ఒకటి ఉన్నది: మేయర్ ఎన్నికలోనే అవకతవకలు అంతగా జరిగితే అంతకంటే కీలక ప్రాధాన్యమున్న (అసెంబ్లీ లేదా పార్లమెంటు) ఎన్నికలలో అటువంటి అక్రమాలు చోటుచేసుకుంటే సంభవించేది ఏమిటి? మన ప్రజాస్వామ్యం ఏమైపోను? చండీగఢ్ మేయర్ ఎన్నిక ఈ ఏడాది జనవరి 18నే జరగవలసి ఉండగా చివరిక్షణంలో వాయిదా వేశారు. రిటర్నింగ్ అధికారిగా నియమితుడైన వ్యక్తి హఠాత్తుగా అనారోగ్యానికి గురై ఆస్పత్రిపాలు కావడం వల్లే ఎన్నికను వాయిదా వేయడం అనివార్యమయింది. అయితే న్యాయస్థానం జోక్యంతో ఆ ఎన్నికను సత్వరమే నిర్వహించక తప్పలేదు. కానీ నిర్వహించిన తీరుతెన్నులు అనేక అనుమానాలకు తావిచ్చేవిగా ఉన్నాయి. ఎనిమిది ఓట్లను రిటర్నింగ్ అధికారి చిత్రంగా రద్దు చేశారు. అవన్నీ ఆమ్ ఆద్మీ పార్టీ%--% కాంగ్రెస్ కూటమికి చెందినవే. ఆ రద్దయిన ఓట్ల బ్యాలెట్ పత్రాలను పరిశీలించేందుకు పోలింగ్ ఏజెంట్లకు అనుమతి నివ్వలేదు. ఈ అల్ల కల్లోలంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొత్త మేయర్‌గా ఎన్నికైనట్టు ఏకపక్షంగా ప్రకటించడం జరిగింది. ఆ ప్రకటన చేసిన రిటర్నింగ్ అధికారి అనీల్ మాసి బీజేపీ మైనారిటీ మోర్చా సభ్యుడు, మునిసిపల్ కార్పొరేషన్ నామినేటెడ్ కౌన్సిలర్ కావడంతో మేయర్ ఎన్నికలో అతడి పాత్ర మరింతగా అనుమానాస్పదమయింది. చండీగఢ్ మేయర్ ఎన్నికను స్థానిక పాలనా సంస్థల సంకుచితత్వ రాజకీయాలకు మరొక తార్కాణంగా కొట్టివేయవచ్చు. అయితే ప్రతిపక్ష 'ఇండియా' కూటమి భాగస్వాములుగా ఆప్, కాంగ్రెస్ పార్టీలు కలసికట్టుగా మొట్టమొదటిసారి బీజేపీని సవాల్ చేస్తూ ముందుకు రావడంతో ఆ మేయర్ ఎన్నిక ఎనలేని ప్రాధాన్యం సంతరించుకున్నది. ఆరంభ దశలో ఉన్న 'ఇండియా' కూటమి తన సంఖ్యాబలం ప్రత్యర్థి ప్రాబల్యాన్ని తీవ్రంగా సవాల్ చేయగలదని 'ఇండియా' కూటమి ప్రప్రథమంగా రుజువు చేసింది. కాగా సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 'ఇండియా' కూటమి ఐక్యతను, మనోస్థైర్యాన్ని మరింతగా దెబ్బ తీసేందుకు చండీగఢ్ మేయర్ ఎన్నిక బీజేపీకి ఒక అవకాశాన్ని కల్పించింది. ఈ కారణంగానే చండీగఢ్ మేయర్ ఎన్నిక పర్యవసానాలు భావి రాజకీయాలకు సూచనలుగా ఉన్నాయి. ఒక విధంగా అవి అమంగళకరంగా ఉన్నాయని చెప్పక తప్పదు. ప్రతిపక్షానికి స్పష్టమైన సంఖ్యాబలం ఉన్నప్పటికీ ఆప్-కాంగ్రెస్‌కు 20 మంది కౌన్సిలర్ల మద్దతు ఉండగా, బీజేపీకి 16 మంది కౌన్సిలర్ల మద్దతు ఉన్నది. అయినప్పటికీ ఆ మేయర్ పదవి 'తస్కరణ'కు గురయింది. అయినప్పుడు భావి ఎన్నికల పోరాటాలలో ఇటువంటి పరిణామాలు సంభవించవనేందుకు భరోసా ఏమిటి? మరింత ముఖ్యమైన విషయమేమిటంటే రిటర్నింగ్ అధికారి కపట ప్రవర్తన, రాజ్యాంగ అధికారులు, ప్రజాస్వామిక సంస్థలూ అంతకంతకూ నిరంతర నిఘాకు గురవుతున్న తీరుతెన్నులకు అనుగుణంగా ఉన్నది. గవర్నర్ల పాత్రను %--% జార?ండ్ గవర్నర్ ఇందుకొక తాజా ఉదాహరణ%--% పాలకులు అంతకంతకూ తమ తీవ్ర పక్షపాత దృక్పథం నుంచి చూస్తున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కానివ్వండి లేదా సీబీఐ కానివ్వండి, చట్టాలను అమలుపరిచే సమస్త అధికార యంత్రాంగమూ అధికారంలో ఉన్న పార్టీకి పూర్తి అనుకూలత, విధేయతతో వ్యవహరించడం మామూలు విషయమయిపోయింది. చివరకు ఎన్నికల సంఘం తటస్థతను కూడా ప్రశ్నించడం జరుగుతోంది! కార్యనిర్వాహక వర్గం అధికారాల దుర్వినియోగంలో భాగంగానే ఈ పరిణామాలు సంభవిస్తున్నాయనే వాదన ఒకటి గట్టిగా ఉన్నది. అందులో నిజం లేకపోలేదు. అయితే ఇవి కేవలం 2014లో మాత్రమే ప్రారంభం కాలేదు. దశాబ్దాలుగా మన అధికార రాజకీయాలలో అవి చాలా సహజంగా, తరచు చోటుచేసుకుంటున్నాయనేది ఎవరూ కాదనలేని సత్యం. ఇందిరాగాంధీ ఒక అర్ధరాత్రి అత్యవసర పరిస్థితిని ప్రకటించి తన ప్రత్యర్థులు అందరినీ అరెస్ట్ చేయలేదా? రికార్డు స్థాయిలో రాష్ట్రాలలో 50 సార్లు కేంద్ర పాలన విధించిన ఘన చరిత్ర కూడా ఆమెదే కాదూ? ఆమె తనయుడు రాజీవ్‌గాంధీ పరువు నష్టం బిల్లు తీసుకువచ్చి పత్రికా స్వాతంత్ర్యానికి భంగం కలిగించలేదూ? ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆయన మంత్రులు తరచూ విమర్శిస్తుండే జవహర్‌లాల్ నెహ్రూ ప్రజాస్వామ్య విలువలు, సంప్రదాయాలను నిష్ఠగా పాటించిన నేతగా ప్రసిద్ధుడు. మరి ఆయన సైతం రాజ్యాంగానికి మొదటి సవరణతో వాక్ స్వాతంత్ర్యానికి అవరోధాలు కల్పించారు. కేరళలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని రద్దు చేశారు. అందరికీ 'మంచిరోజులు' తీసుకువస్తామనే హామీతో నరేంద్ర మోదీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చింది. బీజేపీ భిన్నమైన పార్టీ అని, కాంగ్రెస్‌కు భిన్నమైన పాలనా సరళిని అనుసరించి ప్రజలకు శ్రేయస్సు సమకూరుస్తుందని నొక్కి చెప్పారు. అత్యవసర పరిస్థితి, చీకటి రోజుల్లో జైలువాసం గడిపిన బీజేపీ నాయకులకు తమ సొంత ప్రభుత్వ హయాంలో కళంకిత రాజకీయ వ్యవస్థను ప్రక్షాళించే అవకాశం లభించింది. మరి వారు ఆ విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించారా? మోదీ పదేళ్ల పాలనలో విపక్ష నేతలను భయభీతులకు గురిచేసి లేదా ప్రలోభాలతో కనీసం నాలుగు ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చి వేశారు. మరో రెండు విపక్ష ప్రభుత్వాలను తమకు అనుకూలంగా మార్చుకున్నారు. ఎన్నికలలో ప్రజలు ఇవ్వని మెజారిటీలను తమ 'సొంత' పద్ధతులలో సాధించుకున్నారు. ఈడీ, సీబీఐ మొదలైన కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎంత చురుగ్గా ఉంటున్నాయో, బీజేపీ పాలిత రాష్ట్రాలలో అంత మందకొడిగా వ్యవహరిస్తున్నాయి. ఇక ప్రలోభాల గురించి చెప్పనవసరం లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు కోట్ల రూపాయలు అందినట్టు ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారు. మంత్రి పదవులు, వివిధ కేసుల నుంచి నిర్దోషిగా బయటపడుతున్న వైనాన్ని గమనిస్తే ప్రలోభాలు వాస్తవమేనని అర్థమవుతుంది. గత రెండు సంవత్సరాలుగా ఎన్నికలు జరగని ముంబై మునిసిపల్ కార్పొరేషన్ రూ.500 కోట్ల విలువ చేసే వివిధ ఆధునికీకరణ ప్రాజెక్టులకు సంబంధించిన కాంట్రాక్టులను పూర్తిగా పాలక బీజేపీ-శివసేన ఎమ్మెల్యేలకు ఇచ్చిందని విపక్ష నేతలకు ఒక్కటీ కూడ ఇవ్వలేదని సమాచార హక్కు చట్టం ఆధారంగా సేకరించిన సమాచారం ప్రాతిపదికన ఇటీవల ఒక ప్రముఖ దినపత్రికలో ఒక వార్త వెలువడింది. రాజకీయ ప్రయోజనాలకు ప్రజల సొమ్మును ఇలా నిస్సిగ్గుగా ఎంపిక చేసిన కొద్దిమందికే పంపిణీ చేస్తున్నప్పుడు అందరికీ సమాన అవకాశాలు లభిస్తాయని విశ్వసించడం ఎలా? రాజకీయవేత్తల ధనబలం ఇప్పటికే ఎన్నికలను కళంకితపరిచింది.

# మానవవాద సిద్ధాంత కర్త దీన్‌దయాళ్


Pandit Deen Dayal Upadhyaya

కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు. రెండవ కోవకు చెందిన వారు పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ. అతి సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య వ్యక్తిగా ఎదిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనసంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్దాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర 'నగ్ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు. చిన్నతనంలోనే తల్లి, తండ్రి మరణించిన దీనదయాళ్ జీ మేనమామ ఇంటిలో పెరిగారు. 1925 ప్రాథమిక విద్యకు శ్రీకారం చుట్టిన దయాళ్ కాన్పూర్‌లో బి.ఎ, చదువు తున్నప్పుడు ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడింది. 1937లో మొదటి కొద్దిమంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు. అప్పటి నుండి ఆయన జీవిత విధానం, గమ్యం మారిపోయింది. సంఘ్‌లో పనిచేస్తూనే బి.ఎ, డిగ్రీ, ఉపాధ్యాయ శిక్షణ ఎం.ఎ, ప్రథమ సంవత్సరం పూర్తిచేశారు. సంఘ్ విస్తరణకు పూర్తి సమయం ఇచ్చేందుకు చదువుకు స్వస్తి పలికారు. ఉత్తర ప్రదేశ్‌లోని లఖంపూర్ ప్రాంతానికి ప్రచారకులుగా నియుక్తులైన కొద్ది సంవత్సరాల లోనే ఆ ప్రాంతంలో సంఘ్ కార్యక్రమాలను వికసింప జేశారు. అది గమనించిన సంఘ్ పెద్దలు వారిని ఉత్తరప్రదేశ్ ప్రాంత సహ ప్రచారకులుగా నియమించారు. ఆయన అసామాన్యమైన ప్రతిభా పాటవాలు అందరినీ ఆకట్టు కున్నాయి.

సంఘ్ కార్యక్రమాలు చూస్తూనే పత్రికారంగంపై దృష్టి సారించి రాష్ట్ర ధర్మ ప్రకాశన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు. ఆ ప్రకాశన్ ద్వారా "రాష్ట్ర ధర్మ", అనే ఒక మాస పత్రిక, "పాంచజన్య" అనే వారపత్రిక, "స్వదేశ్" అనే దిన పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలు దీనదయాళ్ జీ కార్యదీక్షకు ప్రతీకలుగా నిలిచాయి. 1952లో భారతీయ జన సంఘ్ లో చేరి ఉపాధ్యక్షులుగా నియమితుడైనారు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొన సాగారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణించాక, పార్టీ బాధ్యతలు భుజాన వేసుకొని విజయ పథంలో నడిపించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక 'స్వదేశ్'లకు సంపాదకులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో 'చంద్రగుప్త మౌర్య' నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు ఉన్నాయని వివరించే క్రమంలో "ఏకాత్మతా మానవతా వాదం" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించారు.

గాంధీజీని కాల్చి చంపిన నేరాన్ని హిందూ మహాసభతో పాటు ఆర్ఎస్ఎస్ పై కూడా మోపిన నేపథ్యంలో, ఆనాటి ప్రధాని నెహ్రూజీ సంఘ్‌ను నిషేధించారు. ఆ నిషేధాన్ని తొలగించాలంటూ జరిగిన ఉద్యమానికి ఉత్తర ప్రదేశ్‌లో దీనదయాళ్ జీ నిర్వహించిన పాత్ర గణనీయమైంది. ఈ హత్యానేరంలో సంఘ్ పాత్ర లేదని దీనదయాళ్ జీ పాంచజన్యలో స్పష్టం చేస్తూ ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా రాసిన రాతలకు ఆనాటి ప్రభుత్వం పాంచజన్యను నిషేధించింది. దానికి బదులుగా "హిమాలయ" అనే మరో వార పత్రికను ప్రారంభించి తన కలంతో నాటి ప్రభుత్వానికి కలవరం పుట్టించారు. ఈలోగా గాంధీజీ హత్యా నేరంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. జాతి, జాతీయత, భారతీయ సంస్కృతి, ధర్మం మొదలైన విషయాలపై ఆయనలోని అభిప్రాయాలు, మౌలిక సిద్ధాంతాలు తదితరాలపై ఆయన రచనా వ్యాసంగం కొనసాగింది. నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలు, భారతీయ తత్వజ్ఞాన సారాన్ని దేశ కాల మాన పరిస్థితులకు అనుగుణంగా అన్వయించి సామ్రాట్, చంద్రగుప్త, జగద్గురు శంకరాచార్య అనే చారిత్రక నవలలను కూడా దయాళ్‌జీ రాశారు.

1951లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రధాని నెహ్రూ విధానాలకు నిరసనగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి బయటికి వచ్చారు. ఆనాడు దేశవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి నెహ్రూ అనుసరిస్తున్న, ముస్లిం సంతుష్టీ కరణ, హిందూ ధర్మ వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికి, భారతీయ సంస్కృతి సభ్యులతో, జాతీయ భావాలతో కూడుకున్న రాజకీయ పార్టీని స్థాపించాలనే ఉద్దేశంతో ఆనాటి ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ గురూజీ సహాయాన్ని అర్థించారు. ఆయన కోరిక ప్రకారంగా పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ జీ, జగన్నాథరావు జీ, సుందర్ సింగ్ భాండారి లాంటి మరి కొందరు యువకులను అప్పగించారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 1951 అక్టోబరు 21న ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా దీనదయాళ్ జీ ఎన్నికైనారు. పార్టీ స్థాపించిన మూడు మాసాలకే 1952లో జరిగిన జనరల్ ఎన్నికలలో పోటీ చేసిన నాలుగు జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటిగా జనసంఘ్ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందింది. తన ఉనికిని సాధారణ ఎన్నికలలో రుజువు చేసుకో గలిగింది. దీనికి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంతో పాటు దీనదయాళ్ జీ సమన్వయ కౌశలం కూడా తోడైంది. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశ వ్యాప్తంగా పటిష్ఠ పరచిన ఘనత దీనదయాళ్‌జీకి ఆయన సహచరులకు దక్కుతుంది.

భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారికి సవాలు విసురుతూ, ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. భారతీయ జనసంఘ్ అఖిల భారత కార్యదర్శిగా ఎక్కువ కాలం పనిచేసిన దీనదయాళ్‌జీ కార్యకర్తల హృదయాలను మలిచి వారి మనస్సులలో అతి స్థిర స్థానాన్ని చూరగొన్నారు. సుఖమంటే ఏమిటో తెలియక కష్టాలనే చవిచూస్తూ దేశ సేవ నిమగ్నమై దానినే జీవన కార్యంగా స్వీకరించాడు. జనసంఘ్‌లో చేరినప్పటి నుంచి మహారథియై పార్టీకి సారథ్యం వహించి, దేశ రాజకీయాలలో జనసంఘ్‌కు ప్రత్యేక స్థానాన్ని కల్పించడంలో కృతకృత్యులై 1967లో పార్టీ అఖిల భారత అధ్యక్షుడు కాగలిగారు. కాలికట్‌లో జరిగిన అఖిల భారత జనసంఘ్ మహాసభలో భారత దర్శనాన్ని ప్రదర్శింపచేసి విశేష కీర్తి నార్జించారు. ఆ కీర్తియే జనసంఘ్ సిద్ధాంత వ్యతిరేకుల కినుకకు కారణమైంది. రాజకీయాలకు చిత్త శుద్ధి గల నేత బలి అయినారు. ఉత్తర ప్రదేశ్‌లోని మొగల్ సరాయి రైల్వే స్టేషన్‌లో 1968 ఫిబ్రవరి 11న రైలు పట్టాల వద్ద శవమై కనిపించారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణం మాదిరిగానే దీనదయాళ్‌జీ మరణం కూడా పలు అనుమానాలకు దారితీసింది.

# ఎక్స్ కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్

19 వ శతాబ్దం సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగం. అలాంటి యుగంలో భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ విల్హెల్మ్ కాన్రాడ్ రాంట్జెన్ ఒక వింతను కనుగొన్నాడు, దానిని చాలా మంది నమ్మలేదు. రాంట్జెన్ యొక్క ఆవిష్కరణ వార్తలు జనవరి 1896 ప్రారంభం నుండి ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించాయి. శాస్త్రవేత్తలు సైతం నివేదికలను ప్రాక్టికల్ జోకర్ ఉపాయం అని కొట్టి పారేశారు. రోగ నిర్ధారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగంలో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్. ఆయన కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగం లోనె కాక భద్రతా రంగంలో ఉపయోగ పడుతున్నాయి. విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మర్చి 27,1845 - 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యాలుల అవధులలో గల ఎక్స్- కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టిక లో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు.



రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెస్ లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యాభ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీ లో చేరుటకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడెరల్ పాలిటెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడ మెకానికల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యాలయంలో ప్రముఖ ప్రొపెసర్ అయిన ఆగస్టు కుండ్ట్ కు ప్రియమైన శిష్యుడయ్యాడు. 1874 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో అధ్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హొహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అధ్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తించాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్థనపై మంచ్ యూనివర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించు కున్నారు. న్యూయార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్ నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్ట్జ్, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డో లతో పని చేశాడు. ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది. రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం) తో పరిశోధనలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయగలవని యీయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించవని రాయింట్జన్ వెల్లడించాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మాత్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం - శాస్త్ర ప్రపంలో ఒక సరికొత్త అధ్యాయానికే కారణ భూతమైనది. ప్రయోగం చేయటం కోసం రాంట్జెన్ ఫోటో గ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యీ కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్య పోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటో లో వచ్చింది. చుట్టూ మాంసం ఉన్నట్లు మసక మసకగా ఉంది. అంటే సజీవంగా ఉన్న మనిషి కంకాళాన్ని ఈ కిరణాల ద్వారా ఫోటో తీయవచ్చని స్పష్టంగా తేలింది.

దురదృష్ట వశాత్తు రాంట్జెన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు పరిశోధకులు యీ ఎక్స్ కిరణాల తాకిడికే క్రమ క్రమంగా మరణించాడు. ఈ ఎక్స్-కిరణాల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతున్నప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదని,యీ కారణంగానే ఎక్స్-కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాంట్జెన్ ఆ కిరణాల ప్రభావంగానే చని పోయాడని రుజువైంది. రేడియో ధార్మికత నుండి రక్షించు కొనుటకు సీసపు కవచాలు వాడే కొద్దిమంది మార్గ నిర్దేశకులో ఆయన ఒకరు. ఆయన చేసిన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కూడా తీసుకోలేదు. నోబెల్ బహుమతిగా వచ్చిన ధనమును వర్జ్ బర్గ్ విశ్వ విధ్యాలయమునకు విరాళంగా యిచ్చాడు. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల యేర్పడే ద్రవ్యోల్బణం వల్ల రాంట్జెన్ చాలా పేదరికంలో మగ్గాడు. తన శేష జీవితాన్ని మునిచ్కి సమీపంలో గల విల్ హెల్మ్ లో గల యింటిలో గడిపాడు. ఆయన కోరిక ప్రకారం ఆయన వ్యక్తిగత, శాస్త్రమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయన మరణం తర్వాత నాశనం చేయటం జరిగింది. 1901 లో రాంట్జెన్ కు మొదటి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. ఈ బహుమతి ఆయన ఎక్స్ కిరణాలు కనుగొని విశేష సేవలందించినందుకు గాను యివ్వ బడింది. కాని రాంట్ జెన్ ఆ బహుమతికి వచ్చిన ఆర్థిక ప్రతిఫలాన్ని తన విశ్వ విద్యాలయమునకు దానమిచ్చాడు. పియరీ క్యూరీ వలే రాంట్జెన్ తన పరిశోధనకు పేటెంట్ హక్కులను తిరస్కరించాడు. మానవాళికి తన పరిశోధన యొక్క ఫలితాలు ఉపయోగకరంగా ఉండాలని, ఈ కిరణాలకు తన పేరు కూడా పెట్టరాదని కోరుకున్నాడు. రమ్‌ఫోర్డ్ మెడల్ (1896), మాటెక్కి మెడల్ (1896), ఎలియట్ క్రెస్సన్ మెడల్ (1897), భౌతిక శాస్త్రం లో నోబెల్ బహుమతి (1901) పొందాడు.

# నేను శపించడం వల్లే కేసీఆర్ ఓడిపోయారు..
# జైలుకు వెళ్లే వాళ్లకు అధికారం అప్పగిస్తారా

ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు, తెలంగాణతో సహా దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలకు సమయం దగ్గరవుతున్న వేళ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ.పాల్ చేసిన కామెంట్లు ఇంట్రెస్టింగ్ గా మారాయి. తాను శపించడం వల్లే కేసీఆర్, కేటీఆర్ ఓడిపోయారని చెప్పారు. తన దీవెనల వల్లే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని చెప్పారు. సొంత ఛారిటీ కింద ఐదు లక్షల కోట్ల రూపాయలు పంచినట్లు తెలిపారు. సొంత చార్టెడ్ ఫ్లైట్స్ లో తిరిగిన తను ఇప్పుడు ప్రపంచాన్ని వదలిపెట్టి పల్లెల్లో తిరుగుతున్నానన్నారు. ఇలా తెలుగు రాష్ట్రాల్లోనే తిరగడం ప్రపంచంలోనే ఎనిమిదో వింత అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ అవినీతిని వేలెత్తి చూపిస్తున్నా ప్రజల్లో మాత్రం మార్పు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాశాంతి పార్టీకి 54 శాతం ఓటు బ్యాంకు ఉందని అన్ని ఛానల్స్ సర్వే నివేదికలు వేశాయని కేఏ.పాల్ వివరించారు. "ఎన్టీఆర్, బాలయోగికి భారతరత్న ఇవ్వాలి. పవన్ కళ్యాణ్ కు బీజేపీతో



అంటకాగాల్సిన అవసరం ఏముంది. ప్రజారాజ్యం ద్వారా చిరంజీవి సీఎం అనుకుంటే కాంగ్రెస్ కు అమ్మేశారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ పొత్తుల కోసం మోదీ, చంద్రబాబు చుట్టూ తిరుగుతున్నారు. ప్రశ్నిస్తామని పార్టీ పెట్టి 25 సీట్లకు అమ్ముడుపోయారు. చంద్రబాబును బిల్ గేట్స్ కు పరిచయం చేసింది నేనే. చంద్రబాబు నాతో ఎన్నిసార్లు భేటీ అయ్యారో చెప్పాలి. జగన్ సిద్ధం- పవన్ మేమూ సిద్ధం-చంద్రబాబు సంసిద్ధం అంటున్నారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. దగ్గుబాటి పురంధేశ్వరి బీజేపీకి ఎలా అమ్ముడుపోయారో అర్థం కావడం లేదు. ఆంధ్ర ప్రజల కోసం, రాష్ట్రం కోసం ప్రధాని మోదీ ఏం చేశారో పురంధేశ్వరి చెప్పాలి" అని కేఏపాల్ డిమాండ్ చేశారు. చంద్రబాబుపై 60 కేసులు, కోర్టుల్లో స్టేలు ఉన్నాయి. జగన్ పై 32 కేసులు ఉన్నాయి. ప్రజాశాంతి పార్టీ మాత్రమే ప్రజలకు మంచి చేస్తుంది. ఏపీలో లేని బీజేపీ కోసం టీడీపీ, జనసేన ఎందుకు పరుగులు పెడుతున్నాయి. ప్రజలందరూ ఆలోచన చేయాలి. ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా. బొత్స సత్యనారాయణ లక్ష కోట్ల రూపాయలు దోచుకున్నారు. ఒకప్పుడు ఆర్థిక ఇబ్బందులతో బొత్స సతీమణి నన్ను కలిస్తే ప్రేయర్ చేశాను. నేనొస్తే వాళ్ల ఓటమి తప్పదనే భయంతోనే విశాఖలో నన్ను అడ్డుకుంటున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై మరోసారి నోరుపారేసుకున్న బాల్క సుమన్



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ మరోసారి నోరుపారేసుకున్నారు. ముఖ్యమంత్రికి చెప్పు చూపించడంపై సుమన్‌కు తెలంగాణ పోలీసులు నోటీసులు పంపించారు. ఈ నోటీసులపై స్పందించారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో సుమన్ మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ ఒక క్రిమినల్ అని.. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన ఒక దొంగ అని ఆరోపించారు. నిన్ననే సుప్రీంకోర్టు రేవంత్‌కు ఆ కేసులో నోటీసు కూడా ఇచ్చిందని తెలిపారు. ఆయననే ఒక క్రిమినల్ అయినప్పుడు అతని నుంచి ఇంతకంటే గొప్పగా ఏం ఆశిస్తామని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన అంటే నిర్బంధం, నయవంచన అన్నట్టుగా తయారైందని మండిపడ్డారు. ఈ రాజకీయ కక్ష సాధింపు చర్యలను ఇప్పటికైనా ఆపేయాలన్నారు. తాను పరుష పదజాలంతో వ్యాఖ్యలు చేశానని కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతోందని.. మరి ఉద్యమ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పైన రేవంత్ కూడా అవే వ్యాఖ్యలు చేశారని చెప్పారు. అలాంటప్పుడు ఆయనపై కూడా కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, తమ పార్టీ నేతలపై పరుష పదజాలం వాడుతున్న కాంగ్రెస్ నేతలపై కూడా కేసులు పెట్టాలన్నారు. కానీ ఇప్పటిదాకా తాము ఎన్ని ఫిర్యాదులు చేసినా కేసు నమోదు చేయడం లేదన్నారు. తమ నేతలపై కాంగ్రెస్ నాయకులు అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నేతలకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని బాల్క సుమన్ హెచ్చరించారు.

# గుంటూరు టీడీపీ జాబితా రెడీ..
# తెనాలి జనసేనకేనా

**గుంటూరు :** గుంటూరు జిల్లాలో టీడీపీ, జనసేన కూటమి మధ్య జనసీట్ల పంపకాలు దాదాపు కొలిక్కి వచ్చాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 17 సీట్లు ఉండగా, ఇరు పార్టీల మధ్య చర్చలు తరువాత 12 స్థానాలపై స్పష్టత వచ్చింది. వీటిలో 11 స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు పోటీ చేయనుండగా, జనసేనకు ఒక స్థానాన్ని కేటాయించినట్టు చెబుతున్నారు. ఆయా స్థానాల్లో దాదాపు సీనియర్లకు అవకాశాలను ఇరు పార్టీలు కల్పించాయి. తెనాలి స్థానం నుంచి ఎవరు పోటీ చేస్తారన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇక్కడ టీడీపీ సీనియర్ నాయకులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తెనాలి నుంచి పోటీ చేయాలని భావించారు. అయితే, ఈ సీటను జనసేనకు కేటాయించడంతో ఆయనకు మరో చోట సీటు ఇచ్చేందుకు టీడీపీ అధినాయకత్వం ఆలోచన చేసోంది. గుంటూరు జిల్లాలో సుమారు 12 స్థానాలకు దాదాపు అభ్యర్థులు ఖరారయ్యారు. వీరి అభ్యర్థిత్వాలను ప్రకటించాల్సి ఉంది. ఖరారు చేసినట్టు చెబుతున్న జాబితాలో మంగళగిరి నారా లోకేష్, వేమూరు నక్కా ఆనందబాబు, పొన్నూరు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, తాడికొండ తెనాలి శ్రావణ్ కుమార్, చిలకలూరిపేట ప్రతిపాటి పుల్లారావు, ప్రత్తిపాడు బూర్ల రామాంజనేయులు, వినుకొండ జీవీ ఆంజనేయులు, మాచర్ల జూలకంటి బ్రహ్మారెడ్డి, గురజాల యరపతినేని శ్రీనివాసరావు, బాపట్ల వేగేశ్న నరేంద్రవర్మ, సత్తెనపల్లి కన్నా లక్ష్మి నారాయణ, రేపల్లె అనగాని సత్యప్రసాద్, తెనాలి నాదెండ్ల మనోహర్(జనసేన) అభ్యర్థిత్వాలు ఖరారైనట్టు చెబుతున్నారు. మిగిలిన సీట్లలో పోటీ అధికంగా ఉండడంతో అభ్యర్థులను ఖరారు చేసే పనిలో అధిష్టానం ఉన్నట్టు చెబుతున్నారు. గుంటూరు పశ్చిమ సీటును జనసేన ఆశిస్తోంది. కానీ, దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఈ సీటుకు టీడీపీ తరపున పలువురు పోటీ పడుతున్నారు. ఇక్కడ టీడీపీ ఇన్‌చార్జ్‌గా కోవెలమూడి రవీంద్ర ఉన్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ శేషయ్య, వెంకటేష్ యాదవ్, మన్నవ మోహన్ కృష్ణ, దేగల ప్రభాకర్ తదితరులు ఈ సీటు కోసం




ప్రయత్నిస్తున్నరు. ఈ సీటును జనసేన నుంచి బోనబోయిన శ్రీనివాస యాదవ్ ఆశిస్తున్నారు. గుంటూరు తూర్పు సీటును ముస్లింలకు కేటాయించాలని పార్టీ టీడీపీ నిర్ణయించింది. ఇక్కడి నుంచి ఇన్‌చార్జ్ మహ్మద్ నజీర్, పార్టీ నేత వహీద్, దివంగత టీడీపీ నేత లాల్ జాన్ భాషా సమీప బంధువు అరిప్‌తోపాటు మరికొందరు ప్రయత్నాలు సాగిస్తున్నారు. పెదకూరపాడులో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌తోపాటు కొత్తగా వచ్చిన నేత భాష్యం ప్రవీణ్ సీటు కోసం ప్రయత్నిస్తున్నారు. నరసారావుపేటలోనూ పోటీ అధికంగా ఉంది. ఇక్కడి సీటు కోసం పలువురు పోటీ పడుతున్నారు. ఇన్‌చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతోపాటు, కడియాల లలిత్, కడియాల వెంకటేశ్వరరావు, నల్లపాటి రాము సీటు కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. నరసారావుపేట ఎంపీ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ దాదాపు ఖరారు చేసింది. జిల్లాలోని మూడు ఎంపీ స్థానాల్లో రెండింటిని టీడీపీ దాదాపు ఖరారు చేసింది. నరసారావుపేట స్థానాన్ని వైసీపీ నుంచి బయటకు వచ్చి, టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్న సిటింగ్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుకు కేటాయించాలని నిర్ణయించినట్టు చెబుతున్నారు. గుంటూరు ఎంపీ స్థానానికి కొత్త అభ్యర్థిని బరిలోకి దించేందుకు టీడీపీ సన్నాహాలు చేస్తోంది. సిటింగ్ ఎంపీ గల్లా జయదేవ్ రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్టు ప్రకటించడంతో ఇక్కడ ఎన్ఆర్ఐ పెమ్మసాని చంద్రశేఖర్‌కు కేటాయించాలని పార్టీ భావిస్తున్నట్టు చెబుతున్నారు. బాపట్ల ఎంపీ స్థానంపై అభ్యర్థిని ఖరారు చేయాల్సి ఉంది.

## కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేసింది : బాల్క సుమన్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ అక్రమంగా తనపై కేసులు నమోదు చేసిందని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో మంచిర్యాల జిల్లా పోలీసులు సుమన్‌కు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కేసులు ఎదుర్కొని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేశామన్నారు. పోరాటాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని



పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చేదాకా ప్రజల పక్షాన పోరాటం చేస్తామని చెప్పారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా నామీద మంచిర్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదుచేసారు.

# జనసేనకు గ్లాసు కష్టాలు

**విజయవాడ :** ఏపీ రాజకీయాల్లో జనసేన కీలకంగా మారింది. బలంగా ఉన్న వైసీపీని ఢీకొట్టేందుకు జనసేన అవసరమని తెలుగుదేశం పార్టీ భావించింది. అందుకే ఆ పార్టీతో పొత్తు పెట్టుకుంది. అదే సమయంలో జనసేన ఎన్డీఏ భాగస్వామ్య పక్షంగా ఉంది. ఒకవైపు తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకొని.. మరోవైపు బిజెపి కోసం పవన్ ప్రయత్నిస్తున్నారు. అటు టిడిపి, ఇటు బిజెపి మధ్య అనుసంధాన కర్తగా ఉన్నారు. ఆ రెండు పార్టీలు సైతం పవన్ కు సరైన గౌరవం ఇస్తూ వస్తున్నాయి. మూడు పార్టీలు కలుస్తాయన్న సంకేతాలు వెలువడుతున్నాయి. సరిగ్గా ఇటువంటి సమయంలోనే జనసేన మరో కష్టంలో చిక్కుకుంది. పార్టీ గుర్తుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడం విశేషం. 2014 ఎన్నికల్లో జనసేన పోటీ చేయలేదు. కేంద్రంలో బిజెపికి, రాష్ట్రంలో టిడిపికి మద్దతు తెలిపింది. గత ఎన్నికల్లో మాత్రం పోటీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 130 నియోజకవర్గాలకు పైగా ఆ పార్టీ అభ్యర్థులు పోటీ చేశారు. అప్పట్లో జనసేన విన్నపం మేరకు గాజు గ్లాసును కేటాయించారు. అయితే ఈసీ నిబంధనల మేరకు అనుకున్న ఓట్లు ఆ పార్టీ సాధించలేదు. దీంతో ఎన్నికల సంఘం జనసేనకు కేటాయించిన గాజు




గ్లాసు గుర్తును ఫ్రీ సింబల్ లో చేర్చింది. దీంతో జనసేన పోటీ చేసిన నియోజకవర్గాల్లో మాత్రమే ఆ పార్టీకి గాజు గ్లాస్ లభించే అవకాశం ఉంది. మిగతా చోట్ల మాత్రం స్వతంత్ర అభ్యర్థులకు సైతం గాజు గ్లాస్ కేటాయించేందుకు ఛాన్స్ ఉంది. దీంతో జనసేన గత ఏడాది డిసెంబర్ 12న ప్రత్యేక దరఖాస్తు అందించింది. తమ పార్టీకే గాజు గ్లాస్ గుర్తును కొనసాగించేలా చూడాలని విజ్ఞప్తి చేసింది. దీంతో జనసేనకు మాత్రమే గాజు గ్లాస్ గుర్తు కేటాయిస్తూ ఈసీ ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చింది. అయితే గాజు గ్లాస్ గుర్తును తమకు కేటాయించాలని కోరుతూ రాజమండ్రి కి చెందిన రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అధ్యక్షుడు గత ఏడాది డిసెంబర్ 20న ఈసీకి దరఖాస్తు చేశాడు. అప్పటికే గాజు గ్లాస్ గుర్తును జనసేనకు కేటాయిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. దీనిని సవాల్ చేస్తూ హైకోర్టులో సదరు నేత పిటిషన్ దాఖలు చేశారు. తమకు కాకుండా తమ తరువాత దరఖాస్తు చేసిన జనసేనకు గాజు గ్లాస్ కేటాయించారంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం స్పందించింది. ఎలక్షన్ కమిషన్ వివరణ కోరింది. జనసేన విన్నపం మేరకు 2023 డిసెంబర్ 12న జనసేనకు తాము సింబల్ కేటాయించామని.. డిసెంబర్ 20న రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ దరఖాస్తు చేసుకున్న విషయాన్ని ఈసీ ప్రస్తావించింది. ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు.. జనసేన ఇచ్చిన దరఖాస్తును జతచేస్తూ కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 13వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈ సింబల్ పై ఎలాంటి తీర్పు వస్తుందో చూడాలి. అటు జనసేన శ్రేణులు మాత్రం ఆందోళనతో ఉన్నాయి.

## అమ్మాపురం చెరువులో ఈతకు వెళ్లి ఇద్దరు పిల్లలు మృతి



మహబూబాబాద్ : మహబూబాబాద్‌జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారులు మృత్యువాతపడ్డారు ఈ విషాదకర సంఘటన తొర్రూరు మండలం అమ్మాపురంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు ఊర చెరువులో మునిగి 10, 12 ఏండ్ల వయసు ఉన్న ఇద్దరు బాలురు మృతి చెందారు. అప్పటి వరకు తమ కండ్ల ముందే తిరిగిన పిల్లలు.. విగతజీవులుగా మిగలడంతో తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రైతుల ఆందోళనను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోంది



**ఢిల్లీ:** ఫిబ్రవరి 14వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జన్మదినమని మాజీ ఎంపీ వి హనుమంతరావు తెలిపారు. దామోదర సంజీవయ్య ట్రస్ట్ చైర్మన్‌గా సంజీవయ్య జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానన్నారు. 13వ తేదీన రైతులు ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తున్నారన్నారు. ఆందోళన రెండు రోజుల ముందే ఢిల్లీలోకి రైతులు రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని వీహెచ్ అన్నారు. రైతులకు ఎన్నో చేశానంటూ ప్రధాని మోదీ గొప్పలు చెబుతున్నారన్నారు. రైతుల ఆందోళనను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని వీహెచ్ అన్నారు. అన్నదాతల నోట్లో మోదీ మట్టి కొడుతున్నారన్నారు. రైతులను ఢిల్లీలోకి రాకుండా అడ్డుకునే అంశాలను ఖండిస్తున్నానని వీహెచ్ అన్నారు. రైతులకు మాట్లాడే హక్కు లేకుండా మోదీ చేస్తున్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భారతదేశ వ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా రైతులు ఓట్లు వేస్తారన్నారు. సెక్యులర్ గా ప్రజల సమస్యలు తెలుసుకుని పార్టీలకు ఓటు వేయాలన్నారు. రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన తిరిగి న్యాయ యాత్ర చేస్తున్నారని అలాంటి ప్రభుత్వం వస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని వీహెచ్ తెలిపారు.

## మేడారం జాతరకు ఏర్పాట్లు పూర్తి : మంత్రి సీతక్క



**ములుగు :** మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తులు పెద్ద ఎత్తున తరలి వెచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అధికారులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని పంచాయతీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం మేడారం శ్రీ సమ్మక్క, సారలమ్మ వన దేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తుంద్నారు. ఈ నెల 23 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అదే విధంగా గవర్నర్‌తో పాటు రాష్ట్రపతి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ కుంభమేళా..మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసినట్లు ఆమె వివరించారు. కాగా, ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు మేడారం జాతర జరుగనున్నది.

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య.. గురుకుల పాఠశాల ముందు కుటుంబసభ్యుల ఆందోళన



సూర్యాపేట మండలం ఇమాంపేట గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న వైష్ణవి అనే విద్యార్థిని హాస్టల్ గదిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు సూర్యాపేటలోని 9వ వార్డులోగల ఎన్టీఆర్ కాలనీ వాసిగా తోటి విద్యార్థినిలు తెలిపారు. విద్యార్థిని ఆత్మహత్య సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, వైష్ణవి మృతిపై తమకు అనుమానాలు ఉన్నాయని, నిజనిర్ధారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఆమె కుటుంబసభ్యులు, బంధువులు డిమాండ్ చేశారు. ఆ మేరకు గురుకుల పాఠశాల ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. అదేవిధంగా సూర్యాపేట పెన్ పహాడ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దాంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





**- మంత్రి దామోదర రాజనర్సింహ**

**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** అందరికీ సంక్షేమం, అభివృద్ధి, విద్య ,వైద్యం అందించడమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోద రాజనర్సింహ అన్నారు. ఆదివారం ఆందోల్ నియోజకవర్గం మునిపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. మునిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ను, బాలికల హాస్టల్ ను సందర్శించి పరిశీలించారు. మోడల్ స్కూల్ విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. మోడల్ స్కూల్లో అందుతున్న సౌకర్యాలను మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్య, ఆరోగ్య వ్యవస్థను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. ముఖ్యంగా బాలికల చదువుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి, పిల్లల చదువు ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలన్నారు. మునిపల్లి మోడల్ స్కూల్ ను గతంలో తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించడం జరిగిందన్నారు. మోడల్ స్కూల్ ను మరింత అభివృద్ధి చేయడానికి, బాలికల హాస్టల్ లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు 85 లక్షల రూపాయల అదనపు నిధులను ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. అనంతరం మునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి ఆకస్మికసందర్శించారు. పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండటంతో పాత భవనాన్ని పూర్తిగా తొలగించి, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి కావలసిన అంచనా ప్రతిపాదనలు ఇవ్వాలని, రూ.4.50 కోట్లు నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. అనంతరం మునిపల్లి మండలం బుదేరా జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల నుండి మెయిన్ రోడ్డు వరకు, ఎన్ హెచ్ - 9 నుండి ఆర్ అండ్ బి గెస్ట్ వరకు రూ.60 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. పిమ్మట కంకోల్ గ్రామంలో రూ.2.50 కోట్ల నిధులతో కొత్తగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిహెచ్సి ఏర్పాటుతో ఈ ప్రాంత 16 గ్రామాల ప్రజలకు సేవలందు తాయన్నారు. వచ్చే దసరాలోగా పీహెచ్ నిర్మాణ పనులు పూర్తి చేసి, డాక్టర్లు నర్సులు, స్టాఫ్ ను ఏర్పాటు చేసుకుందామన్నారు. ప్రభుత్వం చేసిన వాగ్దానాల అమలుకు కట్టుబడి ఉందన్నారు. పెద్ద చెల్మెడ లో రూ.4.35 కోట్లతో నిర్మించనున్న జడ్పీహెచ్ఎస్ కొత్త భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ప్రతి గ్రామంలో పిల్లలకు ప్రమానికమైన విద్యానందించాలని, అందుకు పాఠశాలలకు కావలసిన మౌలిక వసతుల కల్పన అభివృద్ధి చేయాలన్నా సంకల్పంతో ఆయా పనులు చేపడ్తున్నట్లు తెలిపారు. నూతన పాఠశాల భవనంలో అంగన్ వాడీ భవనాలు ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో డిఇఓ వెంకటేశ్వర్లు,టిఎస్ఇడబ్ల్యుఐడిసి ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ రవీందర్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపల్స్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రి దేవి,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, మునిపల్లి ఎంపీపీ, జడ్పిటిసి, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పదోవ విద్యార్థుల వీడ్కోలు సంబరాలు




**వాస్తవ నేస్తం,వైరా:** పట్టణంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతిగృహంలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ ఘనంగానిర్వహించారు. పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సంబరాలకు డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. హాస్టల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో 10/10 ఉత్తమ ఫలితాలు సాధించాలని తద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులనుఎంతో క్రమశిక్షణతో తీర్చిదిద్దడంలో బాలుర హాస్టల్ సంక్షేమ అధికారి తేజావత్ దశరథ్ ను ఆయన అభినందించారు. పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నెంబర్ వన్ లో ఉంచాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులను క్రమశిక్షణతో పాటు మంచి నడవడికతో పిల్లలను తీర్చిదిద్ది పద్ధతి ప్రకారం మేను అందించి బాలుర ఆరోగ్య విషయాల్లోను క్రమశిక్షణ పర్యవేక్షణ తో గమనించి శ్రద్ధ వహిస్తున్న బాలుర సంక్షేమ హాస్టల్ అధికారి తేజ వత్ దశరథ్ ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను వారంలో అందజేసే మెనూ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులుఆటపాటలతో పదో తరగతి విద్యార్థుకు వీడ్కోలు పలికారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, బాలుర సంక్షేమ అధికారి తేజ వత్ దశరథ్, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సావరిన్ గోల్డ్ బాండ్ ధర గ్రాముకు 6,263









**ముంబై :** తాజాగా జారీచేసే సావరిన్ గోల్డ్ బాండ్ ధరను గ్రాముకు రూ.6,263గా నిర్ణయించినట్టు రిజర్వ్‌బ్యాంక్ తెలిపింది. సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ 2023-24-నాల్గవ సిరీస్ ఇష్యూ ఈ నెల 12 నుంచి ప్రారంభమై, ఐదు రోజులు అమలులో ఉంటుంది. చివరకు ఈ నెల 16న ముగుస్తుంది. ఇండియన్ బులియన్ జ్యువెల్లర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) ప్రకటించే మూడు రోజుల బంగారం సగటు ధర (ఇష్యూకు ముందు మూడు పనిదినాల ముగింపు ధర) ఆధారంగా గోల్డ్ బాండ్లకు ధర నిర్ణయిస్తారు. బాండ్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, డిజిటల్ రూపంలో చెల్లింపులు జరిపే మదుపుదారులకు నిర్ణీత ధరకంటే గ్రాముకు రూ.50 చొప్పున కేంద్ర ప్రభుత్వం డిస్కౌంట్ ఇస్తుంది. అంటే వారికి గోల్డ్ బాండ్ రూ.6,213 ధరకు లభిస్తుందని ఆర్బీఐ తెలిపింది. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంక్‌లు, ఎంపికచేసిన పోస్టాఫీసులు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బొంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల ద్వారా ఈ బాండ్లను ఆర్బీఐ విక్రయిస్తుంది. గోల్డ్ బాండ్లకు వాటి ముఖవిలువపై 2.50 శాతం వార్షిక వడ్డీని ఆరు నెలలకు ఒకసారి చొప్పున కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్బీఐ ఇస్తుంది. ఈ సావరిన్ గోల్డ్ బాండ్ కాలపరిమితి ఎనిమిదేండ్లు కాగా, 5వ సంవత్సరం తర్వాత ముందుగానే రిడీమ్ చేసుకునే అవకాశం ఉన్నది. రుణాలు పొందేందుకు ఈ బాండ్లను తనఖాగా ఉపయోగించుకోవచ్చు. బంగారం కొనుగోలుకు వర్తించే కేవైసీ నిబంధనలే గోల్డ్ బాండ్లకూ వర్తిస్తాయి.

## ఆర్థిక సంవత్సరంలో భారీగా పెరిగిన పత్యక్ష పన్ను వసూళ్లు!

2024 ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు 20శాతం పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.15.60 లక్షల కోట్లుగా ఉండగా.. మొత్తం ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం సవరించిన అంచనాల్లో 80శాతం. ప్రత్యక్ష పన్ను వసూళ్లలో బలమైన వృద్ధి కనిపిస్తుందని సీబీడీటీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ నెల ఫిబ్రవరి 10 వరకు ప్రత్యక్ష పన్నుల వసూళ్లు రూ.18.38లక్షల కోట్లు. గతేడాది కంటే 17.30శాతం ఎక్కువ. ప్రత్యక్ష పన్ను వసూళ్ల నుంచి నికర రీఫండ్ పోగా.. రూ.15.60 లక్షల కోట్లు. గత ఏడాది నికర వసూళ్లతో పోలిస్తే 20.25 శాతం ఎక్కువ.

## విమాన ఇంధనాలపై పన్నులు తగ్గించాలట..

విమాన ఇంధనాలపై విధిస్తున్న సుంకాన్ని తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలితప్రాంతాలకు పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్యా సింధియా సూచించారు. కరోనా వైరస్‌తో కుదేలైన దేశీయ విమానయాన రంగం తిరిగి వృద్ధి బాటపట్టిందని, అయినప్పటికీ అధిక పన్నులతో కొంతమేర ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నదని మంత్రి వ్యాఖ్యానించారు. విమానయాన సంస్థ నిర్వహణలో ఇంధనం కోసం పెట్టే ఖర్చు 40 శాతంగా ఉంటుంది. ప్రస్తుతం 12 రాష్ట్రాలు, యూటీలు జెట్‌ఫ్యూయల్‌పై 1-4 శాతం వరకు వ్యాట్‌ను విధిస్తుండగా, మిగతా రాష్ట్రాలు 20-30 శాతం వరకు వసూలు చేస్తున్నాయని

## దైవ కృపలోనే ప్రజలు సుభిక్షం

**- ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తొగుట మధవానంద సరస్వతి**

శ్రీ చెన్న బసవేశ్వర మందిరం వెండి ఆభరణాలు



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట దైవ కృపలోనే ప్రజలు సుభిక్షంగా ఉండాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తొగుట మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. ఆదివారం శ్రీ చెన్న బసవేశ్వర మందిరం వెండి ఆభరణాల అలంకరణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతన తోనే మనశ్శాంతి లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడుచుకోవాలన్నారు. భక్తిని మించిన భక్తి లేదని భక్తిలోనే విముక్తి లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న బసవేశ్వర ఆలయ కమిటీ పెద్దలు జీలపల్లి వెంకన్న గుప్తా ఉల్లిగడ్డల నాగరాజు, పెద్దలు కోడూరు అంజయ్య, సర్వోత్తమ శర్మ, మనోహర్ శర్మ, కందికృష్ణ, దిగి నాగేష్, శ్రీధర్ రెడ్డి, రాజు, వీరేశం, నాగు, బుక్ ని అశోక్, అనిశెట్టి జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీల అభివృద్ధి సంక్షేమం కోసం బడ్జెట్లో కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలి



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** ఎస్సీ,ఎస్టీల అభివృద్ధి సంక్షేమం కోసం బడ్జెట్లో కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయంలో అనేక సంవత్సరాలుగా ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు, పద్ధతిలో విధులను నిర్వహిస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దళిత రత్న ఏర్పుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో 2,75,891 కోట్ల బడ్జెట్లో దళితులకు 21,874 కోట్ల కేటాయించిందని, గత బడ్జెట్ కంటే తక్కువ అని అన్నారు. గత బడ్జెట్లో దళిత బంధు కోసం 17,700 కోట్లు, ఎస్సీ ప్రత్యేక నిధి 36,750 కేటాయించింది కానీ ఖర్చులు మాత్రం చెయ్యలేదు, పేరుకే దళితుల సంక్షేమం, అభివృద్ధి, నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటనలు తప్ప ప్రభుత్వాలు చిత్తశుద్ధి లో లేదన్నారు. దళితుల కోసం కేటాయించిన నిధులను దళితుల అభివృద్ధి క్షేమం కోసమే ఖర్చులు చేయాలని నిధులు దారి మళ్లించకుండా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో అసైన్డ్ ల్యాండ్స్ అసైన్డ్ పట్టాదారుల రైతులకు, చాలా సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో కాస్తులో ఉన్నటువంటి రైతులకు పర్మినెంట్ పట్టాలు ఇచ్చేందుకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటించాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయంలో ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతుల ద్వారా అనేక సంవత్సరాలుగా పనిచేస్తూ పర్మినెంట్ కోసం ఎదురుచూస్తున్న అన్ని శాఖల ఉద్యోగులకు ఉద్యోగాలు పర్మినెంట్ చేసి వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర పక్షాన డిమాండ్ చేశారు.

## మ్యారేజ్ బ్యూరో ప్రారంభోత్సవంలో పాల్గొన్న నీలం ముదిరాజ్




**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం గ్రామ పరిధిలో సత్యం మ్యారేజ్ బ్యూరో ప్రారంభోత్సవం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ఎంఆర్ అధినేత నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఎన్ఎంఆర్ నాయకుడు వీర్నాల సత్యనారాయణ ముదిరాజ్ సత్యం మ్యారేజ్ బ్యూరో అన్ని కులాల పరిచయ వేదిక అనేది అందరికీ ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుకోలేని స్థితిలో ఉన్న వారికి కూడా ఉపయోగపడుతుందని నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. సత్యం మ్యారేజ్ బ్యూరో డైరెక్టర్ వీర్నాల సత్యనారాయణ మాట్లాడుతూ అంతేకాకుండా వివిధ అనేక కులాల పరిరక్షణకు వివాహ వేడుకలకు ఈ యొక్క పరిచయ వేదిక ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎన్.ఎం.ఆర్ వివిధ మండల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** జిల్లా కేంద్రంలో సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ సినీ తార జ్యోతిశ్వరి పాల్గొని పేదలకు అన్నదానం చేసారు. సంగం చారిబుల్ ట్రస్ట్ చైర్మన్, న్యాయవాది సుధీర్ కుమార్ సంగెం సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, సలీమ్, శుభాష్, అంబయ్య, దత్తు, రాకేష్, శేఖర్, లకన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలకుల అనుభవ రాహిత్యంతో తెలంగాణకు నీటి కష్టాలు తప్పవు: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

**- ఛలో నల్లగొండ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**

**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** కాంగ్రెస్ పాలకుల అనుభవ రాహిత్యంతో తెలంగాణ ప్రజలకు నీటి కష్టాలు తప్పవని, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కేఆర్ఎంబీ తాకట్టు పెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ, తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం బిఆర్ఎస్ అధినేత ఈనెల 13న తలపెట్టిన ఛలో నల్లగొండ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను నేడు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలపై సర్వజనులు ఏకమై కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అకుంఠిత దీక్షతో సస్యశ్యామలంగా మారిందని ఎంతో కష్టపడి నిర్మించుకున్న తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలకుల అనుభవ రాహిత్యంతో మరోమారు ఎడారిగా మారనుందని రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలకు నీటి కష్టాలు తప్పవన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎప్పటికైనా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారే శ్రీరామరక్ష అని అన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఈనెల 13న తలపెట్టిన ఛలో నల్లగొండ భారీ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కెపి.వెంకటేష్, నవాబ్, వెంకటేష్, లక్ష్మయ్య, నర్సింగ్, తారా సింగ్, నవీన్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## హాస్పిటల్స్ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న మేయర్




**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** ప్రగతి నగర్ జేఎన్టియూ రోడ్ నెక్సా షోరూం ఎదురుగా నూతనంగా నిర్మించిన ప్రసాద్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవ వేడుకలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్. ఈ సందర్భంగా అతిథులు ప్రసాద్ హాస్పిటల్స్ యాజమాన్య వైద్య బృందానికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు. హైదరాబాద్లో పేరుగాంచిన ప్రసాద్ హాస్పిటల్స్ ప్రగతి నగర్ రోడ్లో నిర్మించడం చాలా సంతోషమని, ఎప్పటికప్పుడు ప్రజలకు మంచి వైద్యాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు రవికాంత్, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తలారి సాయి ముదిరాజ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, రాము, అజయ్ వర్మ, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు



**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** నియోజకవర్గంలోని సూరారం లోని శ్రీ కట్ట మైసమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మవారిని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు నేడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ జీ.సురేష్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాఘవరెడ్డి, గణేష్, వారాల వినోద్, ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** మూసాపేట కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్ తండ్రి కొడిచర్ల సాయిలు నేడు దశదిన కర్మ, సంతాప సభ సందర్భముగా వారి నివాసానికి వెళ్లి మహేందర్ ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరము సాయిలు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించిన కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్.

## వాసవి మాత కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**- ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం**



**వాస్తవ నేస్తం,కోదాడ:** వాసవి మాత కరుణా,కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోదాడ వాసవి క్లబ్ అధ్యక్షులు వంగవీటి నాగరాజు అన్నారు. ఆదివారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని కోదండ రామాలయంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని తీరొక్క పూలతో అందంగా అలంకరించి ఆలయం వద్ద క్లబ్ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవరశెట్టి బ్రహ్మయ్య, లక్ష్మీ ప్రవీణాల సహకారంతో ఏర్పాటుచేసిన ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరి భాస్కర్ రావు, వెంపటి ప్రసాద్, చల్లా లక్ష్మీనరసయ్య, లోకేశ్వరరావు, సతీష్ కుమార్, శ్రీనివాసరావు, గుడుగుంట్ల సాయి, గరిడేపల్లి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ నూతన సంఘం

**వాస్తవ నేస్తం,బోనకల్:** మండల కేంద్రంలో మండల తెలంగాణ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట మహిళ కార్యదర్శి దేవరకొండ రమాదేవి హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సంఘం బలోపితం కోసం కృషి చేయాలన్నారు. విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ల సమస్యల పరిష్కారం కోసం సంఘం పాటుపడుతుందన్నారు. అనంతరం నూతన బోనకల్ మండల తెలంగాణ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ కమిటీ ఏర్పాటు చేశారు. మండల కమిటీ అధ్యక్షులుగా రావుట్ల వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ విశ్వజ్ఞాచారి, కోశాధికారినంచర్ల బ్రహ్మ(చంటి), ఉపాధ్యక్షులుగ నంచర్ల వెంకట నరసింహాచారి, రుద్రాక్షల మల్లికార్జునచారి, సహాయ కార్యదర్శిలు రావుట్ల లక్ష్మణచారి, చిట్టోజు కృష్ణమాచారి, పంతంగి సురేష్ చారి, వెగ్గెలం బ్రహ్మాచారి, ప్రచార కార్యదర్శులుగా బంగారు అప్పలాచారి, వజ్రాల రాధా కృష్ణమా చారి, రామ మడుగు సైదేశ్వరాచారి, మేడిద



శ్రీనివాసచారి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి, జిల్లా అధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శికొత్తూరు రామాచారి, జిల్లా ఉపాధ్యక్షులు పంతంగి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవి



**- ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్ రావు మొకాశి**

**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** మండలంలోని తోషం గ్రామ పంచాయతీ పరిధిలోని తోయగూడ పరిసర ప్రాంతంలో కొలువుధీరిన పులికప్చూర్ పుణ్య క్షేత్రాన్ని సందర్శించి పవిత్ర పుష్య మాస ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆశావహ అభ్యర్థి కోవ దౌలత్ రావు మొకాశి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురాతన కాలం నుంచి తరతరాలుగా వస్తున్న ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను తు.చ తప్పకుండా పాటించాల్సిన భధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని అన్నారు. ఇప్పటి తరం వాటి తరం వాటిని ఆచరిస్తూ, ఈ టెక్నాలజీకి అనుగుణంగా ఉంటు బావితరల వారు కొనసాగించే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఈ



కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ కుంరం దస్రు, కోరెంగ యశ్వంత్ మహరాజ్, ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, ఆదివాసి రైతు సేన జిల్లా కన్వీనర్ తోడషం భూమ పటేల్, వేడ్మ చంపత్ రావు,రాయి సేంటర్ ఉప మేడి ఆత్రం భీం రావ్, కేడిఆర్ సైన్యం అధ్యక్షులు కాత్లె బుచ్చన్న, ఆదివాసి విద్యార్థి సేన జిల్లా కన్వీనర్ కుంరం చత్రుఘన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచెన్న బసవేశ్వరుడిని దర్శించికున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు

**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట పట్టణంలోని శ్రీ చెన్న బసవేశ్వర మందిరం నందు వెండి ఆభరణాల అలంకరణ మహొూత్సవ కార్యక్రమంలో ముఖ్యఅథిగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా.. అసెంబ్లీ ఇంచార్జ్ పులి మామిడి రాజు మాట్లాడుతూ.. ఆలయకమిటి, భక్తులందరి సహాయ సహకారాలతో సుమారు 15 కిలోల వెండి ఆభరణాలను స్వామి వారికి చేయించడం జరిగిందన్నారు. బసవేశ్వరునికి వెండి తొడుగు, లింగమూర్తికి ముఖ తొడుగు, స్వామి వారికి ఆభరణాలను చేహించారని తెలియజేశారు. పూరవీదుల గుండా ఆభరణాలను అంగరంగ వైభవంగా ఊరేగింపు చేసి, ఆలయ ప్రాంగణంలో మహిళా మూర్ధులు అందరూ కలిసి భజన కార్యక్రమాలు నిర్వహించి,



తదుపరి స్వామి వారికి ఆభరణాలను అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఇట్టి కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు జీర్లపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి నాగన్న, సేవకులు పాండు రంగారెడ్డి, రాచ్చన్న స్వామి, శాంతు కుమార్, వీరేశం, దారా రాజేష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణికరావు, కొల్కూరి రాజశేఖర్, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, నర్సింహాగౌడ్, కృష్ణ గౌడ్, శ్రీకాంత్ రాజ్, లింగం, వీరేశం, ఆదిత్య మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు



**వాస్తవ నేస్తం, కోటగిరి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోటగిరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ(కిడ్స్) ద్వారా 1974 -2000 సంవత్సరాలలో చదివిన పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య నేర్పిన గురువులను సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు, రామకృష్ణ, డీవీకే ప్రసాద్ రావు, వెంకటసుబ్బయ్య , శ్రీరాములు, ప్రభాకర్, సత్యనారాయణ, శివలింగ్ రావు, శ్రీనివాస రావు, పూర్వ విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలని పరామర్శించిన మాజీ ఎంపీ గోడం నగేష్



**వాస్తవ నేస్తం,బజార్హత్నూర్:** మండలంలోని చెందునాయక్ తాండ గ్రామానికి చెందిన పడ్వాల్ గంగా సింగ్ తల్లి, వంజారా బుతాయి గ్రామానికి చెందిన కరడు నారాయణ ఇటీవలే అనారోగ్యం తో మృతి చెందడంతో వారి ఇరువురి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ గోడం నగేష్ తన కార్యకర్త లతో కలిసి పరామర్శించి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారిని ఓదార్చారు. ఆయనతో పాటు పాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, మాజీ మండల కన్వీనర్ నానం రమణ, సూది నందు, కోట రాజేశ్వర్, విష్ణు, సర్పంచ్ గ్యానేశ్వర్, రబిడే రవి, నానాక్ సింగ్, ఫాతు సింగ్, తరసింగ్, తదితరులు ఉన్నారు.

# అలాంటివేమీ నాకు అడ్డంకి కాదు



భీమ్లా నాయక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ సంయుక్తా మీనన్. ఆ తర్వాత బింబిసారతో బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. గతేడాది విరూపాక్ష, డెవిల్ సినిమాలతో టాలీవుడ్ ప్రేక్షకులను అలరించింది. అంతే కాకుండా ధనుశ్ సరసన సార్ చిత్రంలోనూ మెరిసింది. వరుసగా అవకాశాలతో సూపర్ హిట్స్ కొడుతోంది. తాజాగా ఈ బింబిసార ఫేమ్ యంగ్ హీరో నిఖిల్ చిత్రంలో నటిస్తోంది. నిఖిల్ హీరోగా తెరకెక్కుతోన్న స్వయంభు చిత్రంలో కనిపించనుంది. అయితే తాజాగా సంయుక్త పోస్ట్ చేసిన ఓ ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారింది. ఆ వివరాలేంటో చూద్దాం. తాజాగా ఈ కేరళ భామ గుర్రపు స్వారీ చేస్తున్న ఫోటోను ట్విటర్‌లో షేర్ చేసింది. అంతే కాకుండా సుదీర్ఘమైన సందేశం కూడా రాసుకొచ్చింది. ఈ ఏడాదిలో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటున్నానని తెలిపింది. నా జీవితమంతా ఎల్లప్పుడూ సాహసాలతోనే కొనసాగుతోందని.. తాను ఎప్పటికీ కంఫర్ట్ జోన్‌లో ఉండేందుకు ఇష్టపడనని వెల్లడించింది. జీవితంలో ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకుంటూ ముందుకు సాగుతానని తెలిపింది. నా నెక్స్ట్ మూవీ స్వయంభూ కోసమే ఇప్పుడు హార్స్ రైడింగ్ నేర్చుకుంటున్నానని రాసుకొచ్చింది ముద్దుగుమ్మ. సంయుక్త ట్వీట్‌లో రాస్తూ.. 'ఈ ఏడాదిలో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటూ జీవితం అంటే ఏంటో తెలుసుకుంటున్నా. నా జీవితమంతా సాహసాలతోనే నడుస్తోంది. కంఫర్ట్ జోన్‌లో ఉండిపోవడాన్ని ఇష్టపడను. నా కొత్త సినిమా స్వయంభు కోసం హార్స్ రైడింగ్ నేర్చుకుంటున్నా. ఇది నాకు కొత్త మానసిక అనుభూతిని కలిగిలిస్తోంది. ఇది నాకు లభించిన అదృష్టం కూడా. ఇది ఒక ఆధ్యాత్మిక, సుసంపన్నమైన ప్రయాణం. గుర్రంతో సామరస్యంగా ఉంటూ.. గుర్రం మనసును దగ్గర నుంచి పరిశీలించడం.. మేమంతా ఒక టీమ్‌గా కలిసి పని చేయడం చాలా అద్భుతంగా ఉంది. అలాగే నా జీవితంలో ఎదురైన ప్రతి ఓటమిని ఒక మెట్టుగా మలచుకుంటున్నా. అలాంటివేమీ నా జీవితంలో అడ్డంకి కాదు.' అంటూ పోస్ట్ చేసింది.



# ఊరు పేరు భైరవకోన నుంచి 'హరోంహర' సాంగ్ రిలీజ్

టాలీవుడ్ యువ హీరో సందీప్ కిషన్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి ఊరు పేరు భైరవకోన ఫాంటసీ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి వీఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ ఫిబ్రవరి 16న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇక రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో మూవీ నుంచి వరుస అప్‌డేట్‌లు ఇస్తున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా నుంచి ట్రైలర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ 'హరోంహర' అంటూ సాగే లిరికల్ వీడియో సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ పాటను చైతు సత్సంగి పాడడంతో పాటు లిరిక్స్ అందించగా.. శేఖర్ చంద్ర సంగీతం అందించాడు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా తెరకెక్కిస్తున్నారు. టైగర్ తర్వాత సందీప్ కిషన్, వీఐ ఆనంద్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ సారి ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో వస్తున్న వీఐ ఆనంద్ ప్రేక్షకులను ఎలా ఇంప్రెస్ చేస్తాడని ఎక్సయిటింగ్‌గా చూస్తున్నారు.

# నా అందంపై నేనే విమర్శించుకున్నా!



నాగిని సీరియల్‌తో విడుదలైన అన్ని భాషల్లోనూ గుర్తింపు తెచ్చుకొన్నారు మౌనీరాయ్ . అక్షయ్‌కుమార్ నటించిన 'గోల్డ్' చిత్రంతో ఆమె వెండితెరకు పరిచయమయ్యారు. 2022లో బ్రహ్మాస్త్ర చిత్రంతో అలరించింది. అదే ఏడాది సూరజ్ నంబియార్‌ను పెళ్లాడింది. ప్రస్తుతం వర్జిన్ ట్రీ చిత్రంతో బిజీగా ఉంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తాను ఎదుర్కొన్న సంఘటనలు, వ్యక్తిగత విషయాలు గురించి చెప్పుకొచ్చారు. 'నేను అందంగా, ఆకర్షణీయంగా ఉండనని నన్ను నేను విమర్శించుకుంటూ అదే నిజమనే నిర్ణయానికి వచ్చా. ఆధ్యాత్మిక ప్రయాణం ప్రారంభించిన తర్వాత ఈ ఆలోచనల నుంచి బయటపడ్డా. నన్ను నేను ప్రేమించడం, నన్ను నేను అంగీకరించడంలో ధ్యానం ఎంతో ఉపయోగపడింది. ఈ విషయం నా స్నేహితులకు తెలుసు. అయితే బయటకు చెప్పడం, మీడియాకు వివరించడం ఇదే మొదటిసారి" అని తెలిపింది. " ఇన్నేళ్ల ఏళ్ల నటనా జీవితంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నా. ఇంత గొప్ప స్థాయిలో నిలిచేందుకు కారణమైన టెలివిజన్ కి రుణపడి ఉంటా. సినిమాలు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు చేస్తానని భావించి 'గోల్డ్' చిత్రంలో నటించాను. అందులో నా పాత్ర నిజ జీవితానికి దగ్గరగా ఉంటుంది. అందుకు నేను సరిపోతాను అనిపించి ఆ ప్రాజెక్ట్‌లో భాగమయ్యాను. ఆ తర్వాత బాగానే చేస్తున్నానని మరికొన్ని సినిమాలకు ఆడిషన్స్‌కు వెళ్లాను. లుక్ టెస్ట్ చేసి షార్ట్‌లిస్ట్ చేసిన వాళ్లలో రెండో స్థానంలో నిలిచిన సందర్భాలు ఉన్నాయి. కానీ అవకాశాలు రాలేదు. వాటికి సరైన కారణాలు ఉండేవి కావు. సినీ పరిశ్రమ ఇలానే ఉంటుందని అప్పుడు అర్థమైంది. ఏది జరిగినా, చేదు అనుభవాలు ఎదురైనా ముందుకే సాగాలి.



# బికినీ కాదు.. అవసరం అయితే ఇంకో అడుగు ముందుకేస్తా!

'రతి నిర్వేదం' సినిమా పేరు చెప్పగానే గుర్తొచ్చే పేరు హాట్ బ్యూటీ శ్వేతా మీనన్ 2011లో మలయాళ, తెలుగు భాషల్లో విడుదలైన ఈ చిత్రం ఎంతగా సంచలనం సృష్టించిందో తెలిసిందే! శ్రీజిత్ విజయ్ కథానాయకుడిగా టి.కె.రాజీవ్‌కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. యధార్థ సంఘటనలతో పి.పద్మరాజన్ రచించిన నవల 'రతినిర్వేదం' 1978లో సినిమాగా తెరకెక్కి సూపర్ హిట్ అయింది. అదే టైటిల్‌తో 2011లో ఆ సినిమాను శ్వేతామీనన్‌తో రీమేక్ చేశారు. 1991లో మలయాళ చిత్రంలో అడుగు పెట్టిన ఆమె గతంలో కొన్ని రొమాన్స్ సీన్స్‌తో బికినీలో కూడా దర్శనమిచ్చి కుర్రకారుకి నిద్ర లేకుండా చేసింది. ఈ విషయంపై తాజాగా ఆమెకు పలు ప్రశ్నలు ఎదురయ్యాయి. రతి నిర్వేదంలో చేసిన పాత్ర మళ్లీ చేయాల్సి వస్తే అంగీకరిస్తారా? అని ప్రశ్నించగా అందుకు ఆమె ధీటుగా సమాధానం ఇచ్చింది. 'నేను చేసే పాత్ర ఏంటో తెలుసుకున్నాకే ఆ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తా. అవును.. గతంలో కథ డిమాండ్ మేరకు బోల్డ్‌గా కనిపించా, శృంగార సన్నివేశాల్లో కనిపించా. బికినీ కూడా ధరించా. సినిమాకు అవసరం అనిపిస్తే బికినీ మాత్రమే కాదు మరొక అడుగు ముందుకేసి నగ్నంగా కూడా నటించడానికి సిద్ధంగా ఉన్నాను" అని బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చింది. 50 ఏళ్ల వయసులో కూడా ఆమె ఈ తరహా పాత్రలు చేస్తానని చెప్పడం చర్చనీయాంశంగా మారింది.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com